మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 07.05.2026 | సంపుటి : 01 | సంచిక : 121 | పేజీలు : 12 | వెల : 2/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RAJANNA SIRICILLA | THURSDAY | 07.05.2026 | Volume : 01 | Issue : 121 | Pages : 12 | Cost : 2/- |





## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు
# ఆమోదం

- కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్
- ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్
- కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,మే 06 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను మిగతా2లో...




# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

- -141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచాన
- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



# అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

**జయశంకర్ భూపాలపల్లి,మే 06 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు, మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం వడ్లు , మక్కలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. జిల్లాలో సుమారుగా 20.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా మల్హార్, మిగతా2లో...

## తిరుమలలో పరిపాలనా
# భవన నిర్మాణం

● టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా శోభరాజ్ ● టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు



**తిరుమల,మే 06 :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు అంశాలపై ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు తిరుమలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపనున్నాయి. తిరుమలలోని వరహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధి పనుల కోసం రూ.3.6 కోట్ల నిధులు కేటాయించారు. అలాగే తిరుమలలో పరిపాలన భవనం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ మిగతా2లో...

## విజయ్‌కు తమిళ
# గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

**చెన్నై,మే 06:** టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని



స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్లు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో మిగతా2లో...



# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

- మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్

**పాట్నా,మే 06 :** బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ మిగతా2లో...

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

● రైతులను వంచించిన రేవంత్, రాహుల్ ● రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు ● రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది ● కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం ● బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం ● రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు



**వరంగల్,మే 06 :** రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మిగతా2లో...

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

- నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక
- కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి,మే 06 :** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, మిగతా2లో...

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

- ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు: రౌండ్ టేబులు సమావేశంలో కవిత



**హైదరాబాద్,మే 06 :** ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాద్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. మిగతా2లో...

## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి
# బాధ్యతల స్వీకారం

- గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్,మే 06 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. మిగతా2లో...

# తిరుమలలో పరిపాలనా భవన నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

కళాకారిణి శోభరాజ్‌ను టీటీడీ ఆస్థాన విద్వాం సురాలిగా నియమించారు. ఇక సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. టీటీడీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు దర్శనం, లడ్డు కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఇచ్చే నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేందుకు తిరుమలలో 51 ప్రాంతాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇక వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జూలై 15 వరకు సిఫార్సు లేఖలను స్వీకరించకూడదని టీటీడీ నిర్ణయించింది. అదనంగా ఖమ్మంలో 20 ఎకరాల్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయం బత్తూరులో ఆలయ నిర్మాణానికి ఇచ్చిన 20 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకో వడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా 7న విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయ నున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమా రు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏ ర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతు న్నా రు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడం తో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లు చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్ గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

**హైదరాబాద్,మే 06:** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాని దన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ పక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27 మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్‌ఏఎం, ఆర్ఎల్ఎస్‌పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

శివధర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్నర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

మహాదేవపూర్, పలిమెల మండలాల్లో వర్షపాతం నమోదయింది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కార్మిక హక్కులకై పోరాడుదాం

● కామల్ల నవీన్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు

**గరిడేపల్లి ప్రజావాణి మే 6** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామం లో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యశీ 140 మేడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జెండా ఆవిష్కరణ గ్రామ అధ్యక్షులు రమణయ్య ఎగరవేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ పాల్గొని మాట్లాడుతూ 1886 అమెరికా దేశం చికాగో నగరంలో 8 గంటల పని దినంకై కార్మికులు నిరసనలు ఆందోళనలు చేపట్టారన్నారు పెట్టుబడుదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనపై కాల్పులు జరిపిందని ఆరుగురు కార్మికులు తూటాలకు బలయ్యారని అన్నారు అనేకమంది నాయకులను ఉరితీసారని కేసులు పెట్టారని తీవ్ర అన్సివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారని అన్నారు ఈ కార్మికుల బలిదానాలు రక్త తరపనలతో మేడే చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు నాటి నుండి నేటి వరకు మేడేను కార్మిక వర్గం ఘనంగా జరుపుకుంటూ చికాగో కార్మిక వర్గానికి విప్లవ జోహార్లు అర్పిస్తూ మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో భారత కార్మిక వర్గం 8 గంటల పని దినం కార్మిక ప్రయోజనాలు సౌకర్యాలు మరియు కనీస వేతనాలు హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేస్తుందని నేడు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలు హక్కులు మరియు సౌకర్యాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తొలగించే కుట్ర చేస్తుందని అన్నారు బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి 12 గంటల పని విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని అన్నారు దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే పోరాట స్ఫూర్తితో ఐక్యంగా సమరశీల ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు మరొకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షోమాన్ని విస్మరిస్తుందని అన్నారు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రవి వీరయ్య కే భూషయ్య కే భాస్కర్ వరుస వీరయ్య రామారావు విక్రమ్ శ్రీను నరేష్ లక్ష్మీనారాయణ గోపి హుస్సేన్ సైదులు తదితరులు పాల్గొన్నారు




## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 6 (ప్రజావాణి):**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 06.05.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ,హరిద్రోదకం,గంధోదకం, పుష్పోదకం,కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

● సిపిఐ డిమాండ్

**గరిడేపల్లి ప్రజావాణి మే 6:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు, మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేసి, అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వేచి చూసి ఫలితాలు రావడంతోనే, కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి ప్రభుత్వం, పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పైన భారం మోపిందనిఆయన అన్నారు. భారత్ వెలిగిపోతోందని పేదరికం లేని దేశంగా భారత్ అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో మరియు విదేశీ పర్యటనల సందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు అన్నీ నీటి బుడగల మాదిరిగా అయ్యాయని ఆయన అన్నారు.పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి పేదవారి నడ్డి విరచడమేనా మీరు చేసేది అని ఆయన అన్నారు. వారు చెప్పే మాటలకు,చేసే విధానాలకు ఆకాశానికి భూమికి ఉన్నంత వ్యత్యాసం ఉన్నదని ఆయన అన్నారు.నిత్యావసర ధరలు పెరిగి ప్రజలుఆర్థికంగా సతమతమవుతున్నటువంటిఈ పరిస్థితులలో వంటగ్యాసు ధరలు,పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలను ఇంకొంచెం అణిచివేతకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడీదారులకు, దేశంలోని కార్పొరేట్ శక్తులకు, బడా బూర్జువా,బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా అణచివేతకు గురి చేస్తున్నదని ఆయన అన్నారు. సామాన్యప్రజలు కార్మికులు ఎదుర్కొంటున్నటు వంటి సమస్యలను కేంద్రం పట్టించుకోకుండా, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి,ప్రజల పై మరింత ఆర్థిక భారాన్ని మోపుతూ వున్నారని ఆయన అన్నారు. పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, చేవా వెంకన్న,కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్, కొత్తపల్లి నర్సయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్య సాయిబాబా తల్లి ఈశ్వరమ్మ వర్ధంతి



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 06:**రామగిరి మండలంలో సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా రెండు నిరుపేద కుటుంబాలకు అమృత కలశాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సత్యసాయి భజన మండలి అధ్యక్షుడు నూక రమేష్ వాణి నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకుడు మర్కొండ సంతోష్ గౌడ్ లు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈశ్వరమ్మ సేవా స్ఫూర్తిని అనుసరిస్తూ సమాజంలో నిరుపేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి ... భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )



**బూర్గంపాడు /ప్రజావాణి / మే 6:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో, పెంచిన పెట్రోలు,డీజీలు, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసీస్తూ పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. పెరిగిన ధరల కారణంగా నిరుపేద ప్రజల వారికి భారంగా మారిందన్నారు.కార్పొరేట్ దోపిడిదారులను నరికట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం ప్రజల అవసరాలను ప్రాథమిక హక్కు గుర్తించాలని దీంట్లో భాగంగానే పెరిగిన ధరలను తక్షణమే తగ్గించాలని కోరారు. బూర్గంపాడు మండల కేంద్రం నుండి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వెళ్లి డిప్యూటీ తహసిల్దార్ కు మెమోరాండం అందించరు.ఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )మండల కార్యదర్శి సపకం. నాగేశ్వరరావు పెనుబల్లి మండల పార్టీ కార్యదర్శి సుధాకర్,సీనియర్ నాయకులు నల్లజాల సత్యనారాయణ, అలవాలా సీతారామరెడ్డి, మండల నాయకులు సొల్లు పుల్లయ్య, సిద్ధారపు సుబ్బారెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, బూర్గంపాడు పట్టణ కార్యదర్శి ముదిగొండ బాలకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాటూరి రాము,పార్టీ నాయకులు కొంచెం నాగరాజు, భూక్యా నాగేశ్వరరావు, ఎట్టి బద్రి, సింగబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మంచినీటి సమస్యలపై. స్పందించిన. పిఓ ఎమ్ ఎమ్ నాయుడు ఈవో ఎం శ్రీనివాసులు సమస్యలపై స్పందించారు

● శ్రీశైలం ఐటీడీఏ పీవో ఏం ఏం నాయుడు

**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 6 (ప్రజావాణి):** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో స్థానిక శ్రీశైలం ఐటీడీఏ పీవో ఏం ఏం నాయుడుని శ్రీశైలం ఐటీడీఏ పిఓ గారికి. శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసులు. కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం వారిని కలసి వినతిపత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుత మార్కాపురం జిల్లా దోర్నాల మండల పరిధిలో చెంచు గిరిజన గూడెంలో దాదాపు 25 కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నారు వారికి గత కొంతకాలంగా మంచినీట్టి బోరు చెడిపోవడంతో పక్కనే రెండు కిలోమీటర్ల దూరంలో వాగు కెళ్ళి నీళ్లు తెచ్చుకుంటున్నారు అయితే ఎండల కాలం కావడంతో ఆ వాగు ఎండిపోయినది అక్కడ నివాసముంటున్న చెంచులకు తాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారికి తక్షణమే ఉన్న బోరును మరమ్మత్తు చేయించాలి కొత్త బోరును. వాటర్ ట్యాంకి ఏర్పాటు చేసి వారి తాగడానికి మంచినీటి అందించి వారి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తారని మీ ద్వారా జిల్లా ఉన్నత అధికారులను చెంచుల తరపున కోరడమైనది స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి మంచిది సమస్యను తక్షణమే పరిష్కరించలా చూస్తానని బోరు ఏర్పాటు చేస్తానని వాటర్ ట్యాంకి ఏర్పాటు చేయిస్తానని ఆయన తెలిపారు ఆయన కలిసిన వారిలో. ఇష్టకామేశ్వరి దేవాలయం దగ్గర. దేవస్థా మంచినీటి బోర్ ఏర్పాటు చేయాలని. దేవస్థానం అధికారులకు ఈవో ఎమ్ శ్రీనివాసులు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. బోర్ ని కలిసిన వారిలో.టీడీపీ ప్రెసిడెంట్ తోకల చిన్నోడు. తోకలో మల్లికార్జున వీరన్న లింగమయ్య చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు





## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.

● బిజెపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి డిమాండ్.



**మంతిని. మన ప్రజావాణి.** మంతని మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి నాయకులు సందర్శించారు అనంతరం మాట్లాడుతూ నిన్న రాత్రి అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు ధాన్యం నిలువ ఉన్న మార్కెట్లో ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యం 45 రోజులుగా రైతులు మార్కెట్లో పడిగాపులు కాస్తున్నా ఎందుకు కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయడంలేదు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించిన కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కొనుగోలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్య ప్రకాష్ బోగో శ్రీనివాస్ రాపర్తి సంతోష్ సబ్బని సంతోష్ సామల అశోక్ సాగర్ రాజశేఖర్ మురళి పాల్గొన్నారు

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరగాలి - - కొండాపూర్ పిఎసిఎస్ సెంటర్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులు.

**కొండాపూర్, మే 06 (ప్రజావాణి):** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను సంగారెడ్డి జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు ఆకస్మికంగా సందర్శించి విస్తృతంగా పరిశీలించారు. ఈ తనిఖీలో సంగారెడ్డి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వైద్యనాథ్, ఆర్డీఓ రాజేందర్ , కొండాపూర్ ఎమ్మార్వో అశోక్, వ్యవసాయ అధికారి గణేష్, ఏఈఓ ప్రేమ్‌రాజ్, సీఈఓ సిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు సెంటర్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. తూకం విధానం, తేమ శాతం పరీక్షలు, రికార్డుల నిర్వహణ, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రైతులు తమ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలని, నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తేమ ప్రమాణాల విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, సెంటర్‌లో తాగునీరు, నీడ, విశ్రాంతి స్థలాలు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు.ఈ సందర్భంగా కొందరు రైతులతో నేరుగా మాట్లాడిన ఆర్డీవో వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణను మరింత మెరుగుపరచి, రైతులకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.






## శ్రీధర్ బాబును సన్మానం చేసిన దళిత నాయకులు.



**మంథని. మన ప్రజావాణి.** మంథని నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద దళితవాడలను మౌలిక వసతులతో అభివృద్ధి పథంలోకి తీసుకోవడానికి మంథని నియోజకవర్గానికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు మంథని మండలానికి మూడు కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు ఈరోజు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంతని డివిజన్ అధ్యక్షులు మంతెన సత్యం మంతిని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ అక్కపాక సదయ్య అక్కపాక సంపత్ చంద్రు రాజమల్లు మంథనిలో శ్రీధర్ బాబును శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది

## మైలారం గ్రామంలో హనుమాన్ మాల ధరించిన స్వాములు అందరికీ అన్నదాన కార్యక్రమం

**ప్రజావాణి శాయంపేట :**మండలం లోని మైలారం గ్రామవాసి నూనె శ్రీనివాస్ స్వరూప గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి జిల్లేడు పూలు తమలపాకులతొ అలంకరించి చందనం చేయడం జరిగింది గ్రామంలో మాల ధరించిన హనుమాన్ భక్తులకు తడి పొడి బిక్ష అన్నదాన కార్యక్రమం ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది భక్తులందరూ విచ్చేసి అందరూ ఒకచోట కూర్చొని భక్తిశ్రద్ధలతో పాటలతో బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి స్వాములు అందరూ విచ్చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు





# పలు గ్రామాల్లో వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి:మే 06:**పెద్దపల్లి నియోజకవర్గ పరిధి ,లోని పలు గ్రామాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. రంగాపూర్‌లోని రాధాకృష్ణ కన్వెన్షన్‌లో గోలి విజయ--భూమయ్య (పోలీస్ శాఖ) కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.అలాగే పెద్దపల్లిలోని వైశ్య భవన్‌లో నిర్వహించిన బజ్జూరి అనురాధ--ప్రసాద్ (ఉపాధ్యాయుడు) కుమార్తె వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.పెద్దకల్వలలోని మెహబూబా బాగ్ గార్డెన్స్‌లో బొజ్జ రమాదేవి--రామూర్తి (ఉపాధ్యాయుడు) కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు మంగళాకాంక్షలు అందించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇదిలాపూర్ గ్రామంలో అల్లం రజిత--రాజేందర్ యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

- **భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.. మారుమోగిన జై శ్రీరామ్ నినాదాలు**



**చెన్నారావుపేట మే 06 ప్రజావాణి :**మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో మంగళవారం రాత్రి హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రలో భక్తుల కోలాహలం మిన్నంటింది. యువకులు కాషాయ జెండాలు చేబూని జై శ్రీరామ్,జై హనుమాన్ అంటూ చేసిన నినాదాలతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యుత్ దీపాలు, పూల అలంకరణల మధ్య స్వామివారి ఊరేగింపు కన్నుల పండువగా సాగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీస్సులు గ్రామస్తులందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుతూ ఈ శోభాయాత్రను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఏటా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భక్తిభావాన్ని చాటుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, హనుమాన్ మాలదారులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార ఎన్నికలు నిర్వహించాల్సిందే: సిపిఐ డిమాండ్



**చెన్నారావుపేట మే 6 ప్రజావాణి :**చెన్నారావుపేట సహకార సంఘాలకు ఎన్నికలు జరపకుండా ప్రభుత్వం నామినేటెడ్ పాలకవర్గాలను నియమించడాన్ని సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు.?ప్రభుత్వ నిర్ణయం సహకార స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు.?కాలపరిమితి తీరిన సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి రైతులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజాధనంతో నడిచే సంస్థలను అధికార పార్టీ నేతలకు అప్పగించడం రాజకీయ స్వార్థమేనని మండిపడ్డారు.రాష్ట్రంలో 50 శాతం మంది రైతులకు కూడా ఇంకా రుణమాఫీ వర్తించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.?రుణమాఫీ అమలులో వైఫల్యం చెందడం వల్లే రైతుల నుంచి నిరసన వ్యక్తమవుతుందని ప్రభుత్వం భయపడుతోందన్నారు.?రైతుల ఆగ్రహాన్ని తప్పించుకోవడానికే ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.?నామినేటెడ్ పద్ధతి వల్ల నిజమైన రైతులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.?సహకార సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సహకార వ్యవస్థ ఉనికికే ప్రమాదమని హెచ్చరించారు.?ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి సహకార రంగాన్ని కాపాడాలని కోరారు.

# రోప్ వే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఖమ్మం ఖిల్లా వద్ద జరుగుతున్న రోప్ వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రస్తుతం లోయర్ స్టేషన్ పాయింట్ వద్ద పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పనుల వేగాన్ని పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.వర్షాకాలంలో పనులు నిలిచిపోకుండా ఉండేందుకు అవసరమైన పనులను ఇప్పుడే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే రోప్ వే కేబిన్ల తయారీ పనులు కోల్‌కతాలో సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. రోప్ వే ప్రాజెక్ట్ ద్వారా పర్యాటకాభివృద్ధి జరుగుతుందని, ఖమ్మం ఖిల్లా ప్రాంతాన్ని ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. రోప్ వే నిర్మాణంలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ రోప్ వే పనులు పరిశీలనలో డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, ఏజెన్సీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా

- **రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 06:**యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు –– 4,000 ఉద్యోగ అవకాశాలు పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు డీఈఈటీ ద్వారా ఉద్యోగ అనుసంధానం -- నమోదు కావాలని సూచన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లిలో టాస్క్ (TASK) రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, గత రెండేళ్లలో అనేక మందికి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. అందులో 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు వివరించారు.యువతకు కేవలం విద్యార్హతలు సరిపోవని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు ఉండాలని సూచించారు. సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ కూడా సమానంగా ముఖ్యమని అన్నారు.ఈ జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని సుమారు 4,000 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంచగా, దాదాపు 1,500 మంది షార్ట్‌లిస్ట్ అయినట్లు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ, టాస్క్ కేంద్రాల ద్వారా యువతకు ఆధునిక నైపుణ్యాలు అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా పెట్టుబడులు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని తెలిపారు.డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (DEET) ద్వారా అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన ఉద్యోగాలకు అనుసంధానం చేసే విధంగా వ్యవస్థ పనిచేస్తుందని, ప్రతి యువకుడు అందులో నమోదు కావాలని సూచించారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది యువత మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. అలాగే వి-హబ్ (V-Hub) ద్వారా మహిళల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొనగా, ఐటీ, బిపిఓ, మార్కెటింగ్, ఉత్పత్తి రంగాల్లో అవకాశాలు కల్పించాయని తెలిపారు. 1,200 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ కాగా, 647 మందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. అగ్నివీర్, పోలీస్ ఉద్యోగాల కోసం ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,యువత సంక్షేమమే "తెలంగాణ రైజింగ్" లక్ష్యమని పేర్కొన్నారు. రామగుండంలో కూడా మెగా జాబ్ మేళా నిర్వహించాలని మంత్రి ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు సేవ చేసే భాగ్యం నా అదృష్టం

- **చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ**



**గరిడేపల్లి ప్రజావాణి మే 6:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గతంలో ఇచ్చినటువంటి జీవోను కొట్టివేస్తూ మళ్ళీ పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని ప్రభుత్వ నిర్ణయం హర్షించదగ్గ విషయం అని, రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాల మేరకు తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం మళ్లీ మాకు రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి రాయినిగూడెం పిఎసిఎస్ పాలకమండలి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి సమస్య రాకుండా అధికారులతో మాట్లాడి రైతుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, డైరెక్టర్లు , బాల్దూరి అంజయ్య, దాసరి నరసమ్మ, బొల్లెపల్లి రామనాథం జాల వీరస్వామి కడప రజిత, ముప్పారపు రామయ్య,పెమగాని వెంకటేశ్వర్లు, బానోత్ సైదులు, మంగళగిరి కృష్ణ పోటు నాగేశ్వరరావు,కామల సుకన్య, సిబ్బంది, సీఈఓ కనకయ్య, దొంగరి శ్రీనివాస్ పాలెల్లి అంజయ్య, నకరకంటి సాయిలు కాట్రేవుల లక్ష్మయ్య, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని శివసేవకులకు అవగాహన కార్యక్రమము




**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 6 (ప్రజావాణి)**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శివసేవకుల స్వచ్ఛందసేవను దేవస్థానం మరింత విస్తృతంగా వినియోగించుకోవడం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అన్నారు.ఈ రోజు ( 06.05.2026) పరిపాలనా భవనములోని సమావేశమందిరంలో శివసేవకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమములో కార్యనిర్వహణాధికారివారు స్వచ్ఛంద సేవలు అందిస్తున్న శివసేవకుల బృందాల సమన్వయకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ అవగాహన కార్యక్రమములో పలువురు శివసేవకులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ. స్వచ్ఛందసేవకు ఆసక్తిగల వారు నేరుగా ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునన్నారు.ఈ ఆన్‌లైన్ విధానంలో వ్యక్తిగతంగా స్వచ్ఛందసేవకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.శివసేవకులు సేవను నిర్వహించు సమయంలో దేవస్థానమే తాత్కాలిక గుర్తింపుకార్డులను అందజేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే శివసేవకులలో తగు అవగాహన కల్పించేందుకు దేవస్థానం కరదీపికను ( పాకెట్ సైజు పుస్తకాన్ని) అందజేయడం జరుగుతోందన్నారు.ఇంకా వారుమాట్లాడుతూ శివసేవకులు క్యూకాంప్లెక్సు, క్యూలైన్ల నిర్వహణ, ఆలయ ప్రాంగణం, అన్నప్రసాదవితరణ, కల్యాణకట్ట మొదలైనచోట్ల స్వచ్ఛందసేవను అందించాలన్నారు.అదేవిధంగా శివసేవకులు వారికి కేటాయిం చిన ప్రదేశాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సేవలను అందజేయాలన్నారు. శివసేవకులందరు కూడా సమయపాలన పాటించడం ఎంతైనా అవసరమన్నారు. స్వచ్ఛందసేవకులందరు కూడా అంకితభావంతో భక్తులకు సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా యాత్రికులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతి యాత్రికుడిని కూడా దేవస్థానానికి వచ్చిన అతిథిగా భావించాలన్నారు.సేవా సమయంలో భక్తులు అడిగే సమాచారాన్ని కూడా సేవకులు ఓపికతో తెలియజేయాలన్నారు. ఈ సాధారణ సమాచారాన్ని దేవస్థానమే శివసేవకులకు సమకూరుస్తుందన్నారు. దేవస్థాన అధికారులు, సిబ్బంది అందరు కూడా శివసేవకులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారన్నారు.దేవస్థానం అధికారులతో తగు సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛందసేవకులు స్వచ్ఛంద సేవలు అందించాలన్నారు.క్షేత్రాన్ని దర్శించే భక్తులకు మరియు దేవస్థానానికి శివసేవకులు వారధిలాగా వ్యవహరించాలన్నారు. ఇకమీదట దేవస్థానం శివసేవకులకు తరచుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో శివసేవకుల విభాగపు పర్యవేక్షకురాలు టి. హిమబిందు, శివసేవకుల విభాగపు సిబ్బంది, స్వచ్ఛందసేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు

# కొత్తపేటలో కరాటే శిక్షణ కేంద్రం ప్రారంభం

- **సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మహేందర్ రెడ్డి పిలుపు**





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి మే 06 (ప్రజావాణి):**పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మరక్షణ సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో ప్రత్యేక కరాటే (కుంగ్‌ఫూ) శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఉదయం 6 గంటలకు గ్రామ సర్పంచ్, ట్రస్ట్ నిర్వాహకులు జీరెడ్డి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి సెలవులను పిల్లలు అర్థవంతంగా, ఆరోగ్యకరంగా గడపాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 8 సంవత్సరాలు పైబడిన ఆడ, మగ పిల్లలకు ఆత్మరక్షణ విద్యలు నేటి కాలంలో ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు మే 6వ తేదీ నుండి జూన్ 15వ తేదీ వరకు కొనసాగుతాయని, శిక్షణను అనుభవజ్ఞులైన సీనియర్ కరాటే మాస్టర్ రాజమల్లయ్య పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ శిక్షణలో చేర్పించి, వారి శారీరక, మానసిక ఉల్లాసానికి తోడ్పడాలని, ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని మహేందర్ రెడ్డి కోరారు.

# కూనవరం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం: పార్టీలో చేరిన 60 కుటుంబాలు






**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే 6:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం: మండలం స్థానిక మండల కేంద్రంలో బుధవారం నాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావులి ఆధ్వర్యంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మరియు ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషాదేవిలి గారు హాజరయ్యారు. నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్‌లిలి గారు గౌరవ అతిథిగా విచ్చేశారు.పదవ తరగతి టాపర్లకు సన్మానం ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి గారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు.విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పార్టీలోకి భారీ వలసలు టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే గారి నాయకత్వం మరియు మండల నాయకుల పనితీరుపై నమ్మకంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 60 కుటుంబాలు ఇతర పార్టీలను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కార్యకర్తలకు భరోసా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు నేను ఎల్లవేళల అందుబాటులో ఉంటాను. కార్యకర్తల సంక్షేమమే నా ప్రాధాన్యత"లి అని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ వైఫల్యాలపై ధ్వజం: గత ఐదేళ్ల వైఎస్ఆర్ పార్టీ పాలనలో నిర్వాసితులకు కనీసం ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ఆర్ఆర్ (R&R) ప్యాకేజీ కింద ఇచ్చే ఇళ్లు "మా బాత్‌రూమ్‌ల అంత కూడా లేవు" అని నిర్వాసితులను అవమానపరిచేలా మాట్లాడటం దారుణం. జగన్ మోహన్ రెడ్డి గారు గతంలో మీటింగ్‌లు పెట్టి, కేంద్రమే నిధులిస్తుందని, తను 5 లక్షల గ్యారంటీ ఇస్తానని చెప్పి అందరి దగ్గర అకౌంట్ నంబర్లు తీసుకున్నారు. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేకపోయారు.

చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అభివృద్ధి: కాకినాడ జిల్లాలో ఉన్న ప్రాంతాన్ని పాడేరు జిల్లాకు మార్చారు.

చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని 11 మండలాలతో ఒక జిల్లాను ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం.పోలవరం నిర్వాసితుల కోసం యుద్ధ ప్రాతిపదికన ఆర్ఆర్ ప్యాకేజీ మరియు నష్టపరిహారం అందిస్తున్నామని, దీన్ని అడ్డుకోవడం వైసిపి మూర్ఖపు చర్య అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.భవిష్యత్తు ప్రణాళికలు ఌ హామీలు: చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రాంతం కోసం 2000 కోట్ల రూపాయలులి కేటాయించి ప్రజలకు న్యాయం చేస్తున్నారు. మిగిలిన గ్రామాలకు కూడా ఈ 2029వ సంవత్సరం లోపు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు.గండి కొత్తగూడెం, మెట్టరామవరం వంటి గ్రామాల్లోని రోడ్లు మరియు ఇతర స్థానిక సమస్యలను అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమ, క్లస్టర్ ఇంచార్జి మోసం రాము, కో క్లస్టర్ షేక్ రసూల్, మాజీ మండల అధ్యక్షులు బారపాటి ప్రకాష్, గడేసుల ప్రేమ్ చందు, మహిళా అధ్యక్షులు సోడే ధనలక్ష్మి, మాజీ జడ్పీటీసీ కన్యాకాపరమేశ్వరి, తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, మండల కోశాధికారి సోమక సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, కార్యదర్శులు చింతం రమేష్, నాచుపల్లి వెంకటేష్, యూనిట్ ఇంచార్జిలు దాసరి నాగేశ్వరావు, చెలికాని వెంకటలక్ష్మి, కుంజ వెంకట్, మరియు బీసీ సెల్, ఎస్సీ సెల్, తెలుగు యువత నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు, సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్, కర్రీ సుదర్శన్ రావు, షేక్ సుభాని, కారం రత్తయ్య,కూర సింగయ్య,పారి సోమయ్య అనుబంధ సంఘాల అధ్యక్షులు బీసీ సెల్ ముప్పినాబోయిన నాగరాజు, ఌఫి సెల్ బర్ల నాగరాజు,రైతు లంబు వాసు,ర్ సెల్ కరక సర్వేశ్వరావు తుంగల కన్నారావు తెలుగు యువత నాయకులు వెళ్ళంకి వెంకన్న, చింతం సాయి, గ్రామశాఖ అధ్యక్షులు బట్టు భాస్కర్ రావు, మడెం రవి చందర్ ప్రసాద్,ఎచ్ రవి, ఉపాధ్యక్షులు సోడే కిషోర్, ప్రధాన కార్యదర్శులు కర్రీ వేణు, ఎడ్ల వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జి దగ్గుబల్లి వినోద్, ఎడ్ల రాంబాబు చిచ్చడి అప్పారావు మరియు కార్యకర్తలు భారీగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# భూ భారతీ స్లాట్లలో ఆలస్యం సహించబోం

- సమయానికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి
- రెవెన్యూ శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**రెవెన్యూ శాఖలో పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు సమయానికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మీ సేవా, భూ భారతీ, సాదా బైనామా, ప్రభుత్వ భూములు, పెండింగ్ సర్వేలు, ఇసుక, ఎస్ఐఆర్ వంటి అంశాలపై సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సాదా బైనామా అంశంపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్,ఎన్ని నోటీసులు జారీ చేశారు, ఎన్ని ఫీల్డ్ ఎన్క్వైరీలు నిర్వహించారు, ఎన్ని అర్హులను గుర్తించారు, ఎన్ని దరఖాస్తులను ఆర్డీవోకు పంపించారో నివేదికలో స్పష్టంగా చూపించాలని ఆదేశించారు. జిల్లాలో సాదా బైనామాకి సంబంధించి తహసీల్దార్లు మార్గదర్శకాల ప్రకారం అన్ని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.సాదా బైనామా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 2014 జూన్ 2కు ముందు జరిగిన లావాదేవీలకే ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తుదారులు భూమి స్వాధీనంలో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ భూమి ఒక్క అంగుళం కూడా రెగ్యులరైజ్ చేయరాదని, సరైన ఆధారాలు లేకుండా భూమి యాజమాన్యం మారకూడదని హెచ్చరించారు. ఆమోదించిన దరఖాస్తులకు పంచనామా తప్పనిసరి కాగా, తిరస్కరణ లకు కారణాలు, ఎన్క్వైరీ నివేదిక సరిపోతుందని తెలిపారు. భూమి స్థితిగతులపై పొరుగు పట్టాదారుల అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.భూ భారతీ పెండింగ్ స్లాట్లపై సమీక్షిస్తూ, రిజిస్ట్రేషన్ జరగని ప్రతి స్లాట్‌కు కారణాలు నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేయని వారి స్లాట్లు రద్దు అవుతాయని ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. భూ భారతీ క్లియరెన్స్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తూ, ప్రతి రోజు 3 మండలాల నుండి క్లియర్ చేసిన ఫైళ్లను జిల్లా స్థాయికి తుది ఆమోదం కోసం పంపించాలని తెలిపారు. జిల్లా స్థాయి ఆపరేటర్ మండల అధికారులతో సమన్వయం చేస్తూ, పంపిన ప్రతి ఫైల్‌కు భౌతిక ప్రతులు తప్పనిసరిగా జిల్లా కార్యాలయానికి చేరేలా చూడాలని సూచించారు.రెవెన్యూ సదస్సుల్లో పెండింగ్ దరఖాస్తులపై మాట్లాడుతూ, అసైన్‌మెంట్ భూములను మినహాయించి, మిగతా దరఖాస్తులను మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా దరఖాస్తులను తహసీల్దార్లు సమయానికి క్లియర్ చేయాలని, పౌర సేవలకు సంబంధించిన దరఖాస్తుల్లో పెండెన్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. తదుపరి సమీక్ష నాటికి ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు.

ప్రతి మండలంలో లభ్యమయ్యే ప్రభుత్వ భూముల వివరాలు, విస్తీర్ణం, అభివృద్ధి కార్యక్రమాలకు అనుకూలతపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భూములను 5, 10, 20 ఎకరాల విభాగాలుగా వర్గీకరించి, రహదారి సౌకర్యం ఉన్నవి, లేనివి అని స్పష్టంగా చూపించాలని సూచించారు. నేలకొండపల్లి మండలంలో ఇప్పటికే స్వయం సహాయక సంఘానికి పెట్రోల్ బంక్ కోసం భూమి కేటాయించిన నేపథ్యంలో, రైస్ మిల్ ఏర్పాటు కోసం మరో 5 ఎకరాల భూమి లభ్యతపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో మార్గదర్శకాల ప్రకారం ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ తక్కువగా ఉన్న చోట్ల బూత్ స్థాయి అధికారుల పనితీరును నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకే ఓటరు రెండు చోట్ల నమోదు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఒక్క చోట మాత్రమే నమోదు ఉండేలా చూడాలని మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.అభివృద్ధి పనులు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎలాంటి ఇసుక సమస్యలు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. 'మన ఇసుక వాహనం' విధానం ప్రకారం ఎవరైనా సాండ్ బజార్ ద్వారా ఇసుకకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులను పరిశీలించి టోకెన్ జారీ చేస్తారని, విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. సాండ్ బజార్‌లో లభించే ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉన్నందున ప్రజలు పొందాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని గ్రీవెన్స్ విభాగానికి పంపించి, అక్కడి నుంచి సంబంధిత అధికారులకు పంపాలని తెలిపారు. ప్రతి వినతిని ప్రజావాణి ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయడంతో పాటు, తీసుకున్న చర్యల నివేదికను కూడా నమోదు చేయాలని సూచించారు. ఏ వినతీ 15 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, 15 రోజులు దాటిన వినతుల వివరాలను కలెక్టర్‌కు నివేదించాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు తమకు వచ్చిన ప్రతి వినతిని 15 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్లు, ఆర్ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**జిల్లాలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సింథటిక్ ట్రాక్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశించారు.లకారం ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఖానాపురం హవేలీ ఊర చెరువు నుంచి ధంసలాపురం వరకు నిర్మిస్తున్న ట్రంక్ మెయిన్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధంసలాపురం వద్ద ఎస్‌టీపీ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని సమీప చెరువులకు విడుదల చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ట్రంక్ మెయిన్‌కు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన చిన్నపాటి పనులను వచ్చే రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసి ఉపయోగానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ పనులు తనిఖీ సందర్భంగా పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ కుమార్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, క్రీడా కోచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# అమీనాబాద్ పిఏసిఎస్ చైర్మన్‌గా మురహరి రవి బాధ్యతల స్వీకరణ



**చెన్నారావుపేట మే 6 ప్రజావాణి :**మండల కేంద్రములోని అమీనాబాద్ స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్‌గా మురహరి రవి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, సభ్యులు బండి స్వరూప, హుస్సేన్, మాదారపు నర్సయ్య, హనుమల ఏకాంతం, దొంతరబోయిన కొమ్మాలు, అలవాల శాంతమ్మ, మొగిలి వెంకట్ రెడ్డి, గడ్డల స్వరూప, ముస్క ఐలయ్య, అనుముల రవి, మల్లాడి వీరారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పులి రమేష్, సిబ్బంది అశోక్, ఎల్లయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంగ్రామ సభకు తరలిన చెన్నారావుపేట

- కాంగ్రెస్ నయవంచనపై బీఆర్ఎస్ సమరశంఖం



**చెన్నారావుపేట మే 06 ప్రజావాణి :**రైతు వ్యతిరేక రేవంత్ సర్కార్ మెడలు వంచేందుకు, వరంగల్ వేదికగా బీఆర్ఎస్ చేపట్టిన రైతు సంగ్రామ సదస్సుకు మండల కేంద్రం నుండి రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కదిలారు. బుధవారం మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న పార్టీ జెండా ఊపి సభకు వెళ్లే బస్సు లను ప్రారంభించారు.వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట అధికారంలోకి వచ్చి, రెండున్నర ఏళ్లుగా ఒక్క హామీ నెరవేర్చని కాంగ్రెస్ తీరును ఎండగట్టడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగింది.హన్మకొండలో జరగబోయే సదస్సుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతుండటంతో శ్రేణుల్లో భారీ స్పందన లభించింది.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుతో అన్నదాతలు తమ సమస్యలను చాటేందుకు స్వచ్ఛందంగా వాహనాల్లో తరలివచ్చారు.కాంగ్రెస్ పోవాలి – కేసీఆర్ రావాలి అన్న నినాదాలతో చెన్నారావుపేట మండలం హోరెత్తింది.వరి, మొక్కజొన్న రైతులకు మద్దతు ధర, బోనస్ విషయంలో ప్రభుత్వం చేస్తోన్న మోసాన్ని నిలదీస్తామని నేతలు స్పష్టం చేశారు.మండల కేంద్రం నుండి పార్టీ శ్రేణులు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా తరలివెళ్లారు.రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్‌కు వరంగల్ గడ్డపైనే బుద్ధి చెబుతామని బాల్నే వెంకన్న హెచ్చరించారు.ఈ సదస్సు రైతు ఆత్మగౌరవాన్ని చాటేలా, ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా ఉండబోతోందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# శాయంపేట మండల కేంద్రం నుండి బదిలీ అవుతున్న సీఐ రంజిత్ రావు సన్మాన కార్యక్రమం



**ప్రజావాణి శాయంపేట :**మండల కేంద్రంలోని సిఐ రంజిత్ రావు బదిలీ వెళుతున్న విషయం తెలిసిందే ప్రజలకు విశిష్ట సేవలు అందించిన సిఐ రంజిత్ రావు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలోని ఎస్ వి కే కె ఫంక్షన్ హాల్ లో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు చల్ల చక్రపాణి ఉపసర్పంచ్ మసికే కుమార్ వార్డు సభ్యులు పల్లెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిఐ ద్వారా కోరిన సమాచారం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ వరంగల్ సీపీకి ఉత్తర్వులు జారీ




**చెన్నారావుపేట మే 6 ప్రజావాణి** చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో రాజకీయ ఒత్తిళ్లతో సామాన్యులపై పెట్టిన అక్రమ కేసులపై పూర్తి సమాచారం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ వరంగల్ సీపీని ఆదేశించినట్లు ఆర్టీఐ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి తెలిపారు. మార్చి నెలలో జల్లి గ్రామంలో జరిగిన గొడవలో సంబంధం లేని వారిపై కేసులు పెట్టడంపై హ్యూమన్ రైట్స్, బీసీ కమిషన్‌ను ఆశ్రయించామన్నారు. అక్రమంగా వ్యవహరించిన నర్సంపేట ఏసీపీ, ఇతర అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# లేబర్ కార్డు రెన్యువల్ తప్పనిసరి చేసుకోవాలి

- ఉప కార్మిక కమిషనర్ కోల ప్రసాద్



**జమ్మికుంట మే06 ప్రజావాణి:**కార్మికులు తమ లేబర్ కార్డులను తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని ఉ మ్మడి కరీంనగర్ జిల్లా ఉప కార్మిక కమిషనర్ కోల ప్రసాద్ సూచించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హై స్కూల్ క్రీడా మైదానంలో బుధవారం మే డే ఉత్సవాల్లో భాగంగా కార్మికులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు పొందాలంటే లేబర్ కార్డు చెల్లుబాటు ఉండటం అత్యంత అవసరమనిఆయనపేర్కొన్నారులేబర్ కార్డు గడువు ముగిసిన కార్మికులు వెంటనే సంబంధిత కార్యాలయాలను సంప్రదించి పునరుద్ధరణ (రెన్యువల్) ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు రెన్యువల్ చేయించుకోని పక్షంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశంఉందనిహెచ్చరించారుకార్మికులు తమ సమస్యలను నేరుగా కార్మిక శాఖ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఇంచార్జ్ కార్మిక శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మధు నాయకులు కోయల్కర్ బాలాజీ సామాజిక కార్యకర్త నలబాల వేణుగోపాల్ తో పాటు వివిధ సంఘాల కార్మిక నేతలు కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటమి భయంతోనే తెరపైకి నామినేటెడ్ ప్రస్తావన

- సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావు
- రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తా
- పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి



**టేక్మాల్ మే 6: (మన ప్రజావాణి)** సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావని, నామినేటెడ్ పదవులు సొసైటీలో తగదని పీఏసీఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. 597జీవోపై రాష్ట్ర వ్యాప్తంగా హైకోర్టును ఆశ్రయించడంతో పాత పాలకవర్గాన్నే కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా సొసైటీ అధికారుల ఉత్తర్వుల మేరకు ఛైర్మన్ గా యశ్వంత్ రెడ్డి, పాలకవర్గం బాధ్యతలను స్వీకరించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావని, కేవలం రైతుల ప్రయోజల కోసమే పని చేయాలని అన్నారు. నామినేట్ పద్దతిలో పదవులను కట్టబెడితే సొసైటీలు నిర్వీర్యమవుతాయన్నారు. అవసరమైతే సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలి తప్ప నామినేట్ పద్దతి సరైంది కాదన్నారు. రైతుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత ఉన్న కారణంగా ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామనే భయంతోనే తెరపైకి నామినేటెడ్ ప్రస్తావనను తీసుకువచ్చిందన్నారు. రైతుల సభ్యత్వంతో కొనసాగుతున్న సొసైటీల్లో నామినేటెడ్ పదవులకు స్థానం లేదన్నారు. అధికారుల పాలనలో కనీసం రైతులు రుణాలు పొందడం కూడా కష్టంగా ఉంటుందన్నారు. వరి కోతల సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. తమ పాలకవర్గం సహకారంతో మరింత ముందుకెళ్తామన్నారు. పాలకవర్గం పూర్తి స్థాయిలో సహకరిస్తే గతంలో నిలిచిపోయిన సొసైటీ పెట్రోల్ పంపును మళ్లీ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సొసైటీల న్యాయం కోసం పోరాడిన అడ్వకేట్ బుచ్చిరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు శ్రీశైలం, శ్రీరాములు, చందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, మాజీ జడ్పీటీసీ ముక్తార్, మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, సాయిలు, శ్రీనివాస్, నాయకులు అడివప్ప, సలీం, భాస్కర్, రమేష్ నాయక్, రవి, శ్రీనివాస్, సీఈవో వేణుగోపాల్, సాయిలు, రైతులు, తదితరులు ఉన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కాలే సామేలు.





**మునగాల ,మే06 , ప్రజావాణి.:** జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాలే సామేలు ను బరాఖత్ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ,శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,గన్నా నర్సింహ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి, కాసర్ల వెంకట్, ఓరుగంటి రవి, ఉప్పల నాగిరెడ్డి, రణబోతు వీరారెడ్డి, దొంతి రెడ్డి మోహన్ రెడ్డి, ఏనుగుల వీరబాబు, బాల్నే శ్రీనివాస్ రెడ్డి, జిల్లేపెల్లి మారయ్య, కాలే రాముడు,ఒట్టే సైదులు,చేగుండి శ్రీనివాస్, బొల్లెద్దు వెంకన్న , యూసఫ్ పాషా, ఇమామ్ వలి,కొర్ర రవి, రఫీ,స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు వరంగా రెనే హాస్పిటల్...

- 18 మందికి ఉచిత మోకాలి కీళ్ల మార్పిడి విజయవంతం
- రోబోటిక్ టెక్నాలజీతో అత్యాధునిక శస్త్రచికిత్సలు
- రూ.40 లక్షల విలువైన వైద్యం ఉచితంగా



**కరీంనగర్ /ప్రజావాణి :** పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో రెనే హాస్పిటల్, శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు ఘనవిజయం సాధించాయి. ప్రొఫెసర్ డా. బంగారి స్వామి, డా. బంగారి రజని ప్రియదర్శిని ఆధ్వర్యంలో ఎంపికైన 18 మంది లబ్ధిదారులకు విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించి, వారిని హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఈసారి కూడా సుమారు 600 మంది రోగులలో నుంచి 18 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ఉచితంగా మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించారు. అందులో 8 మందికి అత్యాధునిక రోబోటిక్ విధానంలో శస్త్రచికిత్సలు చేయగా, మిగతా వారికి సాధారణ పద్ధతిలో చికిత్స అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, సుమారు రూ.40 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించడం గొప్ప సేవ అని ప్రశంసించారు. కరీంనగర్ జిల్లాకు రోబోటిక్ కీళ్ల మార్పిడి సాంకేతికతను తీసుకురావడం అభినందనీయం అన్నారు. ప్రొఫెసర్ డా. బంగారి స్వామి మాట్లాడుతూ, తన తల్లిదండ్రుల స్మారకార్థం ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. పేదలకు అందుబాటులో అత్యాధునిక వైద్యం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తన సతీమణి డా. రజని ప్రియదర్శిని సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. కేవలం రెండు రోజుల్లోనే 18 శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేయడంలో వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు కీలక పాత్ర పోషించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సేవలను కొనసాగిస్తూ, ప్రతి ఏడాది పేదలకు ఉచిత ఐవీఎఫ్ చికిత్సలు అందించడమే కాకుండా, 2026 డిసెంబర్ నుంచి సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న పిల్లలకు ఉచిత వైద్యం అందించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, పీజీ విద్యార్థులు, ఫిజియోథెరపిస్టులు, డైటీషియన్లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. "సేవే పరమో ధర్మః"ను ఆచరణలో చూపిస్తున్న రెనే హాస్పిటల్ పేదల ఆశాకిరణం.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి





**పాల్వంచ/మన ప్రజావాణి (మే 06):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వలస ఆదివాసి గ్రామాలైన మధ్యగుంపు నుండి కొత్తూరు వరకు ఉన్న 18 గ్రామాలు ఇప్పటికీ ప్రాథమిక సదుపాయాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ గ్రామాల్లో గణనీయమైన జనాభా, ముఖ్యంగా చిన్నారులు నివసిస్తున్నప్పటికీ, విద్య, విద్యుత్, సురక్షిత తాగునీరు మరియు ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరంగా ఉంది. ఈ 18 గ్రామాల్లో 12 గ్రామాలకు ప్రాథమిక పాఠశాలలు లేవు. కేవలం రెండు గ్రామాల్లో మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, మిగిలిన గ్రామాలు తాత్కాలికంగా ఎన్‌జీవోల సహాయంపై ఆధారపడుతున్నాయి. అదేవిధంగా, 13 గ్రామాలు ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేకుండా చీకట్లోనే జీవనం సాగిస్తున్నాయి. కేవలం నాలుగు గ్రామాల్లో మాత్రమే పరిమితంగా విద్యుత్ లేదా సోలార్ సదుపాయం ఉంది. తాగునీటి సమస్య కూడా తీవ్రమైనదే. గంద్రబండం వంటి గ్రామాలు ఇప్పటికీ వాగులపై ఆధారపడడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. అదనంగా, 11 గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారులు పోషకాహారం, ప్రాథమిక ఆరోగ్య సేవలకు దూరంగా ఉన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత గ్రామాలకు తక్షణమే ప్రాథమిక సదుపాయాలు, పాఠశాలలు, విద్యుత్, సురక్షిత తాగునీరు మరియు అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పరిపాలనను కోరడం జరిగింది. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సుందిల్లలో దేవాలయ భూమి సంరక్షణకు అడుగులు

- ఆక్రమణకు గురైన భూమి స్వాధీనం.
- హద్దులు నిర్ధారించిన అధికారులు.
- అక్రమాలను,అవినీతిని సహించే ప్రసక్తే లేదు.
- ఆలయ ఈ.ఓ రాజ్ కుమార్.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 06 :** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన భూములను కాపాడేందుకు అధికారులు కీలక చర్యలు చేపట్టారు. ఇటీవల గ్రామ పరిసరాల్లో ఉన్న ఆలయ భూమిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు, రామగిరి మండల తహసిల్దార్ ఆదేశాల మేరకు మండల సర్వేయర్ నాదెండ్ల రాధిక, దేవాలయ చైర్మెన్,పాలక వర్గ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆక్రమణకు గురైన భూమిని స్వాధీన పరుచుకొని భూమికి స్పష్టమైన హద్దులు నిర్ధారించి హద్దులు వేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ... దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు భూమి పరిమితులను ఖరారు చేసి,భవిష్యత్తులో ఎటువంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే దేవాలయంలో దేవుడు పేరు చెప్పి ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, దేవాలయ భూమి, శివాలయం భూములకు త్వరలో సర్వే నిర్వహించి భూములను కాపాడుతామని అన్నారు. దేవాలయ చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు రేకుంట్ల రవి,రాజిరెడ్డి,ఈ చర్యలను స్వాగతిస్తూ, దేవాలయ ఆస్తులను రక్షించడంలో ఇది ముఖ్యమైన ముందడుగు అని అభిప్రాయపడ్డారు. స్థానిక రైతులు,గ్రామ పెద్దలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు. చాలా కాలంగా ఆలయ భూములపై అనిశ్చితి నెలకొని ఉండగా,ఇప్పుడు హద్దులు నిర్ణయించడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ భూముల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఎక్కడైనా ఆక్రమణలు ఉన్నట్లయితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సుందిల్ల గ్రామంలో జరిగిన ఈ చర్యలు ఇతర గ్రామాలకుకూడా ఆదర్శంగానిలవాలని స్థానికులు ఆకాంక్షించారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు కార్యక్రమం

- మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్నసదానందం







**జమ్మికుంట మే 6( ప్రజావాణి):** జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వ్యవసాయ మార్కెట్ కమిటిజమ్మికుంట కాటన్ మార్కెట్ నందు నేడు యార్డు నందు రైతు వారోత్సవాలు నిర్వహించడం జరిగినది అందుకు గాను రైతు వారోత్సవంలో భాగముగా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలుఅనే అంశములపై రైతులకు వివరించిన మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నసదానందందీని అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతులకు కావాలసిన అన్ని సౌకర్యా సదుపాయాలు మార్కెట్లో కల్పించబడినవి. రైతులు పండించిన తమ పంటలకు మంచి గిట్టుబాటు ధరలు లభించును. కావున రైతులు నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి తమ సరుకులను అమ్ముకోగలరు రైతులు వారి సరుకులను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డ్ కు వచ్చు క్రమంలో లేదా మార్కెట్లో అమ్ముకొని ఇంటికి వెళుతున్న క్రమంలో ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగినచో రైతు చనిపోతే రూ. ఒక (1) లక్ష, లేదా శాశ్వత అంగవైకల్యం అయితే రూ.75 వేల లేదా తాత్కాలిక అంగవైకల్యం జరిగినట్లయితే రూ 25 వేల బీమా సౌకర్యం మార్కెట్ కమిటి ద్వారా అందించబడునని అని వారు తెలిపినారుఇట్టి కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ మతి పుల్లూరి స్వప్న సదానందం కార్యదర్శి శ్రీ ఎన్. రాజా వైస్ ఛైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి సభ్యులు శ్రీపతి రెడ్డి సునీల్ సతీష్ రాజేశ్వర రావు సదానందం సురేష్ దీక్షిత్ శ్రీనివాస్ రెడ్డి రషీద్ పాషా తిరుపతిశ్యామ్ కుమార్ శ్రీనివాస్ కేడిసిసి బ్యాంక్ సిబ్బందిప్యాక్స్ సిబ్బంది సహకార బ్యాంక్ సిబ్బంది అగ్రికల్చర్ సిబ్బంది వ్యాపారస్తులుహమాలీ దాడువై కార్మికులు ఆడకూలీలు రైతు ప్రతినిధులు, మీడియా మిత్రులు మార్కెట్ సిబ్బంది (373) మంది రైతులు పాల్గొనడం జరిగినదిఈ కార్యక్రమములో భాగముగా ఆదర్శ రైతులకు శాలువాలతో ఘనముగా సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమము లో పాల్గొన్న రైతులకు మజ్జిగ ప్యాకెట్లు బిస్కెట్ వాటర్ బాటిళ్ళు పంపిణి చేయడం జరిగినది.

# జంట పట్టణాల్లో మినరల్ వాటర్ పేరుతో నీళ్ల దోపిడి?

- సుద్దజలము పేరుతో అపరిశుభ్రత నీరు అమ్మకాలు
- పట్టించుకోని అధికారులు










**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ప్రతీ జీవికి ప్రాణాధారం నీరు. నీరు లేనిదే జీవుల మనుగడ లేదు. తిండి లేకపోయినా దోసెడు నీళ్లు తాగి ప్రాణాలను దక్కించుకుంటాం. ప్రాణుల జీవనానికి అత్యంత ముఖ్యమైంది నీరు. దీన్నే కొందరు ఆసరాగా మార్చుకొని తాగునీటి అమ్మకంతో డబ్బు సంపాదిస్తున్నారు. ఎంతొ చైతన్య వంత మైన పలాస జంట పట్టణాల్లో శుద్ధ జలము పేరుతో నాసిరకం నీరు అమ్మకాలు చేస్తున్న రని ఆరోపణలు ఉన్నాయి..నిజానికి అనుమతులు లేకుండానే వాటర్ ప్లాంట్ల ఏర్పాటు చేసి,శుద్ధజలం పేరిట దోపిడీ జరుగుతుందనీ ఇక్కడ చర్చ జరుగుతుంది. పుట్టగొడుగుల్లా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లు శుద్ధి చేయకనే, అపరిశుభ్ర క్యాన్లలో సరఫరా పరిగిలో రోజూ రూ.లక్షల్లో నీటి వ్యాపారం పట్టించుకోని ప్రజారోగ్య శాఖ అధికారులు జోక్యం చేసుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు..ప్రతీ జీవికి ప్రాణాధారం నీరు. నీరు లేనిదే జీవుల మనుగడ లేదు. తిండి లేకపోయినా దోసెడు నీళ్లు తాగి ప్రాణాలను దక్కించుకుంటాం. ప్రాణుల జీవనానికి అత్యంత ముఖ్యమైంది నీరు. దీన్నే కొందరు ఆసరాగా మార్చుకొని తాగునీటి అమ్మకంతో డబ్బు సంపాదిస్తున్నారు. అధిక ఆదాయం కోసం అడ్డదారులు వెతుకుతున్నారు. నిబంధనలను ఉల్లంఘించి కల్తీ నీటినే మినరల్ వాటర్‌గా అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండానే వాటర్ ప్లాంట్లు పెట్టి ప్యూరిఫైడ్, మినరల్ వాటర్ పేరిట మాయ చేస్తున్నారని. విమర్శలు ఉన్నాయి.. సరఫరా చేస్తున్న నీటిని కొని తాగి అనేక మంది అనారోగ్యానికి గురవుతున్నారు.ఇప్పటికైన్ ఉన్నతి అధికారలు జోక్యము చేసుకొని పలాస జంట పట్టణాల్లో నీ ప్రజలకు నిజాలను వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..

## ఉపాధి హామీ కూలీల రిపోర్టర్ ను పెంచాలి: ప్రత్యేక అధికారి వెంకట నారాయణ





**షాబాద్//, మే,06( ప్రజావాణి ):** షాబాద్ మండలంలో ఉపాధి హామీ పథకం పనులను మరింత వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి వెంకట నారాయణ ఆదేశించారు. లేబర్ రిపోర్ట్‌ను పెంచి, అర్హులైన ప్రతి కార్మికుడికి పని కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.మండల పరిధిలో జరుగుతున్న పనులను సమీక్షించిన సందర్భంగా అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. గ్రామ స్థాయిలో కార్మికులను చేర్చుకొని, పనిదినాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ పడకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని వెంకట నారాయణ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాబాద్ ఎంపిడిఓ అపర్ణ, ఎంపీఓ, ఏపీఓ పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యములో సమావేశం






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ లో కమిటీ బాధ్యులకు అధ్యక్షులు పలు సమస్యలపై వివరించి వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమములో ప్రెస్ క్లబ్ కు చెందిన పలు అంశాలపై విస్తృతంగా చర్చ నడిపి రాబోయే ప్రెస్ మీట్ లకు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై సమయపాలన పాటించడం మెసేజ్ పెట్టగానే అందరూ స్పందించడం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం కొత్తవారి కి మన ప్రెస్ క్లబ్ గురించి వివరించి వారితో ప్రెస్ క్లబ్ నీ బలోపేతం చేయడం ఇలా రక రకాల విషయాలను ప్రతి ఒక్కరికి బోధించి ప్రతి ప్రెస్ మీట్ లను విజయవంతం చేయాలని,మనకు తెలిసిన వారికి ప్రెస్ క్లబ్ గురించి వివరించి వారితో మాట్లాడి ప్రెస్ మీట్ లను నిర్వహించేలా చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో హాజరైన జర్నలిస్టులు ఏ నరేంద్ర కుమార్ జిల్లా వైస్ ప్రెసిడెంట్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఫసుద్దీన్,కార్యదర్శి వి ఆర్ కె వెంకట్రాజు కేశిరాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ సాల్మన్ శ్రీనివాసరావు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అవినాష్, కె రాజారత్నం,తోట మురళి,ఆనంద్, వినయ్ తో పలువురు జర్నలిస్టులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగింది.

## షాబాద్ మండలంలో రోడ్డు ప్రమాదం

- రెడీమిక్స్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆటో బోల్తా
- పలువురి ప్రయాణికులకు గాయాలు







**షాబాద్ //మే 6 (ప్రజావాణి ):** షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మల్లారెడ్డి గూడ గ్రామ గేట్ సమీపం వద్ద గల రెడీ మిక్స్ లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో సరైన మార్గంలో వస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాదానికి కారణం లారీ డ్రైవర్ నిర్లక్ష్యమేనని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మైనార్టీ గర్ల్స్ జూనియర్ కళాశాల టాపర్‌కు ఘన సన్మానం

- హుజూరాబాద్ ఏసీపీ మాధవి విద్యార్థిని సుష్మ స్వరాజ్ ఘనంగా సన్మానించారు





**జమ్మికుంట, మే 6 ( ప్రజావాణి):** జమ్మికుంట మైనార్టీ గర్ల్స్ జూనియర్ కళాశాల ( జి 1)కు చెందిన విద్యార్థిని సుష్మ స్వరాజ్ విద్యలో ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచిన సందర్భంగా హుజూరాబాద్ ఏసీపీ మాధవి ఆమెను ఘనంగా సన్మానించారు ఆమె సాధించిన ఉత్తమ ఫలితాలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందిఈ సందర్భంగా జమ్మికుంట మండలంలోని వివిధ పాఠశాలల టాపర్ విద్యార్థులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి అభినందనలు తెలియజేశారు విద్యార్థుల కృషిని ప్రోత్సహించే భాగంగా ప్రత్యేక భోజన విందును ఏర్పాటు చేశారుఈ సన్మాన కార్యక్రమం జమ్మికుంట విద్యా వర్గాల్లో ఆనందాన్ని నింపగా ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా నిలిచింది పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు సుష్మ స్వరాజ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పేదల సంక్షేమం, రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి









**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వల గూడెం గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో ఎక్కడ తగ్గకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధికంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించామని అన్నారు.

దొరల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తే, తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, గత పాలకులు వరి వేస్తే ఉరి వేసినట్లే అని బెదిరిస్తే, తమ ప్రభుత్వం పూర్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు చెల్లించామని అన్నారు.రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం భారీ ఎత్తున వడ్లు, మొక్కజొన్న పంట పండినప్పటికీ ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇప్పటికే పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మే నెలాఖరికి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ధరణి కారణంగా వచ్చిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను అర్హత మేరకు త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా దరఖాస్తులు అర్హత మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తుకు గరిష్టంగా మూడు నెలలలో పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

లబ్ధిదారుల స్పందన

గువ్వలగూడెం గ్రామంకు చెందిన ఒంగోలు ఉష మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన తాను ఎంతో ఆనందంగా ఉన్నానన్నారు. గత 10 సంవత్సరాల్లో ఇంత మంచి కార్యక్రమం జరగలేదని, ప్రభుత్వం చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిందని తెలిపారు. తమ గ్రామానికి ఇందిరమ్మ పథకం క్రింద 35 ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమని, గతంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో సంతోషంగా ఉన్నానని, ఇందిరమ్మ ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు.నేలకొండపల్లి లబ్ధిదారు గుడిపూడి నాగమణి మాట్లాడుతూ గతంలో ప్రయాణాలకు ఛార్జీలు ఉండేవని, ఇప్పుడు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం లభించడం వల్ల సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పేదలందరికీ అందిస్తూ ఇది నిజంగా పేదల ప్రభుత్వం అని నిరూపించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు,ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నా యని తెలిపారు.పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.

అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

- జమ్మికుంట కొనుగోలు కేంద్రంలో అన్నదాతల అరిగోస
- రైతాంగ సమస్యలు పరిష్కరించాలి
- కొత్త మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి





**జమ్మికుంట మే 6( ప్రజావాణి):** అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి తాము పండించిన మొక్కజొన్న పంటను విక్రయించేందుకు వారం రోజులుగా జమ్మికుంట కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నారని వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలనిలారీల కొరత సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారుబుధవారం రోజున జమ్మికుంట కొత్త మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారుఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 29 న అట్టహాసంగా ప్రారంభించిన కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 10% కూడా కొనుగోలు చేయలేదనీ కొనుగోలు కేంద్రంలో రోజుల తరబడి అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారని వెంటనే కొనుగోళ్ళు యుద్ధ ప్రాతిపదికన జరపాలని, తూకం వేసిన బస్తాలు లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు సుమారు 30 వేల క్వింటాళ్ల మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రంలో విక్రయించ డానికి సిద్ధంగా అన్నదాతలు ఎదురుచూస్తున్నప్పటికీ మార్క్ పెడ్ అధికారుల నిర్లక్ష్యం వహించడం మూలంగా అన్నదాతలు. అరిగోశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిల్వ చేయడానికి గోడౌన్ సమస్య తీవ్రంగా ఉందని రవాణా కోసం లారీల సమస్య ఉందని నిర్వాహకులు చెబుతున్నారని సమస్యలు పరిష్కరించాల్సిన అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారుఒకవైపు వాతావరణ శాఖ అకాల వర్షాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నప్పటికీ కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు మార్కెట్లో కనీస సౌకర్యాలు పాలకవర్గం కల్పిస్తున్నప్పటికీ మార్క్ఫెడ్ సిబ్బంది తగినంతగా లేకపోవడం మూలంగా కొనుగోలు ఆలస్యం అవుతున్నాయి అన్నారు. వెంటనే తగినంత సిబ్బందిని నియమించి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారుథంబ్ ఇంప్రెషన్ రాకపోవడం మూలంగా అనేక మంది రైతులు తాము పండించిన పంటనుమద్దతుదరకు అమ్ముకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కొనుగోళ్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారుమండలానికి ఒక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారుకొనుగోలు సెంటర్లలో సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారుఏలాంటి పైరవీలకు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా ప్రాధాన్యత క్రమంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు కనీస మద్దతు ధరకు బహిరంగ మార్కెట్లో ధరకు సుమారు క్వింటాల్కు 700 వ్యత్యాసం ఉండడంతో మధ్య దళారులు రైతులను మభ్యపెట్టి దోచుకుంటున్నారన్నారుఅధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారురాజకీయాలకు అతీతంగా రైతులకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దండి సతీష్, వడ్లూరి కిషోర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్, మండల అధ్యక్షుడు కాయిత లింగారెడ్డి కోశాధికారి లింగంపల్లి శ్రీనివాస్ రైతులు గుండారపు కుమారస్వామి,ఉష్కే మల్ల సంజీవ్ సమ్మయ్య భూమి రెడ్డి రజిత రాజిరెడ్డి రాజేశ్వరరావు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ కార్యక్రమాలపై పోలీసులకు సమాచారం ఇవ్వండి

- నేరాల నివారణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలి: చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్




**చిలుకూరు మే06(ప్రజావాణి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చిలుకూరు పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సామాజిక అంశాల పట్ల, నేరాల నిర్మూలన పట్ల ప్రజల భాగస్వామ్య అవసరం పట్ల అవగాహన కల్పించారు. నేరాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 100కు తెలియజేయాలని ఎస్ఐ హనుమా నాయక్ సూచించారు. ప్రజల రక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు మహిళా వేధింపులు, బాలల వేధింపుల పట్ల 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. పండుగల నేపథ్యంలో ప్రజలంతా సోదరా భావంతో కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అక్రమ రవాణాకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్
- వానాకాలం ఎరువులు, విత్తనాలు సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 06):** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల రైతుల వారోత్సవంలో భాగంగా విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన, వానాకాలం సీజన్‌కు సంబంధించిన ఎరువుల సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం రోజు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులు, విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 6,59,743 ఎకరాల్లో సాగు కొనసాగుతుందని తెలిపారు. ఇందులో సుమారు 2.25 లక్షల ఎకరాల్లో పత్తి, 1 లక్ష ఎకరాల్లో మొక్కజొన్న, 1.75 లక్షల ఎకరాల్లో వరి పంటలు సాగు అవుతున్నాయని వివరించారు. గత సంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో కూడా అదే స్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి డీలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గుర్తింపు పొందిన సంస్థల నుంచే విత్తనాలు, ఎరువులను సేకరించి ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు పారదర్శకంగా విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని పేర్కొంటూ జిల్లా, మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల సరఫరా ఎంతో సున్నితమైన అంశమని, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుండి రైతులు ఇక్కడికి వచ్చి ఎరువులు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్కువ ధరకు లభిస్తాయని భావించి నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఉండవచ్చని, అలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలు జరుగుతున్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. గత సంవత్సరంలో జిల్లాలో ఐదు నకిలీ విత్తనాల కేసులు నమోదయ్యాయని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఎరువుల వినియోగం, నిల్వ, నాణ్యత ప్రమాణాలు, స్టాక్ నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు విధానాలపై డీలర్లకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు ఎరువుల డీలర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలతో సహా మరో పోరాటానికి సిద్ధం

- నీటి మూటలైన ఏరియా జిఎం, కార్మిక శాఖ మంత్రి హామీ
- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు)దూలం శ్రీనివాస్



**(మన ప్రజావాణి), మందమర్రి:- మే 6 :** సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు విధులు కల్పించాలని డిమాండ్ చేస్తున్న పోరాటాన్ని మరింత ఉధృతంగా నిర్వహించేందుకు కుటుంబాలతో సహా మరో పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ,సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ ఫిబ్రవరిలో ముగిసిన, ఇప్పటివరకు కొత్త టెండర్ పిలవకపోవడంతో మూడు నెలలుగా విధులు లేక, వేతనాలు రాక, 213 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఇబ్బందులు పడుతున్నారని, కొత్త టెండర్ పిలిచి విధులు కల్పించాలని చేసిన పోరాటంలో భాగంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ గత నెలలో హామీ ఇవ్వగా, ఆయనపై గల గౌరవంతో, అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మీద నమ్మకంతో పోరాటాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. కానీ 15 రోజులు గడిచిన, ఇప్పటివరకు ఎలాంటి కదలిక లేకపోవడంతో కార్మికులంతా తిరిగి కుటుంబాలతో సహా పోరాటానికి సిద్ధం కావాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల విషయంలో ఏరియా జిఎం తోపాటు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ సైతం స్పందించి, హామీ ఇచ్చిన, నెలలు గడుస్తున్నాయే తప్ప, సమస్య పరిష్కారం అయ్యే మార్గం కనిపించకపోవడంతో అధికారులు, కార్మిక శాఖ మంత్రి మాటలు నీటి మూటలే అని తేలిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు, నేతలు ఇచ్చిన హామీని నిలుపుకోలేక పోవడంతో మరల తిరిగి పోరుబాట పట్టాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో పాటు, వారి కుటుంబ సభ్యులు సైతం ముందుకు వస్తామని తెలియజేయడంతో తిరిగి పోరాటానికి కార్యచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ స్పందించి, సమస్యకు పరిష్కారం చూపించకపోతే రాబోయే రోజుల్లో జరిగే పోరాటానికి సింగరేణి అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం వొడితల ప్రణవ్

- ప్రమాదం జరిగిన స్థలం పరిశీలన,రైతులను ఆదుకోవాలని అధికారులకు సూచన
- కన్నీటి పర్యంతమైన రైతులను ఓదార్చిన ప్రణవ్ బాబు
- రైతు ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం





**జమ్మికుంట మే 6 (ప్రజావాణి):** రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని,మంగళవారం నాడు వావిలాల నుండి వంతడుపుల వెళ్ళే రహదారిలో జరిగిన ప్రమాదం తెలిసిన వెంటనే అధికారులను రైతులను ఆదుకోవాలని ఆదేశించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రైతులతో మాట్లాడారు.ప్రమాదానికి గల కారణాలను,పంట నష్ట పోయిన తీరును రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ ను చూడగానే రైతులు కంటతడి పెట్టగా వారిని ఓదార్చారు.ఇది పూర్తిగా రైతు ప్రభుత్వమని రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన నష్ట పరిహారం అందేలాగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ అర్జున్,తనుగుల గ్రామ సర్పంచ్ కిరణ్,వార్డ్ సభ్యులు,మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు మెలుగురీసదయ్య,డైరెక్టర్లు,మండల,పట్టణ అధ్యక్షులు పరశురామ్ రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు,సీనియర్ నాయకులు దేశిని కోఠిరాకేష్ రెడ్డి,సాయిని రవిపూరేళ్ళ రాకేష్.పొనగంటి మధునాగేంద్రతదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

- ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ






**(మన ప్రజావాణి) మందమర్రి:-లి మే 6:** క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకా శారీరక దృఢత్వాన్ని తోడ్పడతాయని, ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారౌవుతారని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో 61వ క్రీడా వార్షికోత్సవ వేడుకలు మంగళవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం, అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సీఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ఏరియా, కోలిండియా స్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులను, కళాకారులను ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు సైతం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సీనియర్ పిఓ, అసోసియేషన్ క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో పందిళ్ళపల్లి వ్యవహారంపై అందిన దరఖాస్తు

- స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- విచారణ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ కు ఆదేశం



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఓ ప్లాటు రే కుల షెడ్డు వ్యవహారంపై నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామానికి చెందిన తూటిపల్లి వీరభద్రం జ్యోతి లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో బుధవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఫిర్యాదు చేసి దరఖాస్తు అందించారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ వేదికపై ఉన్న జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ను ఐదు నెలల క్రితం ప్రజావాణి గ్రీవెన్స్ లో అందించిన దరఖాస్తు మేరకు చేసిన విచారణ ప్రకారం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవహారంపై తక్షణం చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ వేదికపై ఉన్న జిల్లా పంచాయతీ అధికారిని పిలిచి ఈ వ్యవహారంలో చేసిన విచారణ నివేదికలు తో పాటు సమగ్రంగా నివేదిక తక్షణం అందజేయాలని డిపిఓ ను ఆదేశించారు. దీంతో స్పందించిన డిపిఓ త్వరలో నివేదిక అందజేస్తానని జిల్లా కలెక్టర్కు తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి స్పందించడం పట్ల బాధిత కుటుంబం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు కలెక్టర్లు బదిలీ.. ఐదు నెలల పొద్దు గడిచే.. ఐదు రోజుల గడువు నెలలు గడుస్తున్న నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు అండగా భరోసా కల్పిస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు అందిన ఫిర్యాదులు దరఖాస్తులు మేరకు చర్యలు తీసుకోవడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు విద్యుత్ సమస్యలు లాంటివి ప్రధానంగా దరఖాస్తులు అందుతున్నట్లు జిల్లా అధికారులు ధ్రువీకరిస్తున్నారు. ఖమ్మం రూరల్ ఆరెంపుల ప్రజా దర్బార్ వరకు సుమారు 12200 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT COLLECTOR, KHAMMAM

Rc.No.P5/1699/2025, Date.1_.02.2026

SHOW CAUSE NOTICE

Sub:- Establishment - Panchayat Secretaries – Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal -Showing negligence in performing his legitimate duties Explanation called for - Show cause notice – issued.

Ref:- Memo.No.A1/132/2025, of the Divisional Panchayat Officer, Khammam, Dated:19.01.2026.

* * *

Based on the written statement of the Sri Bandi Nagendra Babu, the then Panchayat Secretary of GP Pandillapally now working at Gram Panchayat Matoor of Madhira Mandal, it is observed that, house bearing No.1-62 was existing prior to his tenure in the name T.Ramayya and after death of the individual, he has mutated the same in the name his wife Smt T.Krishnaveni as per death certificate and documents. The proofs and old records were destroyed in intentional fire accident in the year 2010-11 and police case was also filed and registered in the matter. But no proofs submitted in the enquiry.

In spite of issuing several instructions on importance of maintaining of records of the Gram Panchayat the Panchayat Secretary has failed to maintain records safely in Gram Panchayat Pandillapally of Chinthakani Mandal, which shows his gross negligence and disobedience in discharging his legitimate duties as per the job chart of the Panchayat Secretary.

Keeping in view of the above, Sri Bandi Nagendra Babu, the then Panchayat Secretary of GP Pandillapally now working at Gram Panchayat Matoor of Madhira Mandal is hereby called upon to explain the reasons as to why disciplinary action should not be taken against him on the above said negligence in discharging her legitimate duties. The individual should submit his written explanation within (7) days from the date of receipt of this show cause notice, failing which, disciplinary action will be initiated under TS CCA Rules.

The Mandal Parishad Development Officer, M.P.P, Madhira is requested to serve the show cause notice against the said Panchayat Secretary and submit the served copy to this office.

for District Collector (PW),
Khammam

To
Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira (Through the MPDO, M.P.P, Madhira).
The Mandal Parishad Development Officer, M.P.P, Madhira. Chinthakani.
Copy to the Mandal Panchayat Officer, Chinthakani and Madhira.
Copy to the Divisional Panchayat Officer, Khammam.
Copy to the Addl.Collector (L.B), Khammam for information.

# ఎండల ఎఫెక్ట్... ఉపాధి హామీ శ్రామికులకు సర్పంచ్ ఆలర్ట్:



**అశ్వారావుపేట /నారాయణ పురం,ప్రజావాణి న్యూస్ మే 6:** అశ్వారావుపేట మండలం నారాయణపురం పంచాయతీ పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఈరోజు ఉపాధి హామీ ( ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ) శ్రామికులతో నారాయణ పురం సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీల పనితీరు, హాజరు నమోదు, పనుల నాణ్యత వంటి అంశాలపై సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు.వేసవి కాలం దృష్ట్యా పనిస్థలాల్లో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు.తీవ్ర ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ శ్రామికులు తగినంత తాగునీరు తీసుకోవడం, మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, తల కప్పుకునే ఏర్పాట్లు చేసుకోవడం అవసరమని తెలిపారు. అలాగే పనిస్థలాల్లో తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అని తెలిపారు.పనికి వచ్చిన శ్రామికులు తమ హాజరును సక్రమంగా నమోదు చేయాలని, ఎవరి పేరు మస్టర్ రోల్‌లో ఉంటే వారే పనికి హాజరు కావాలని స్పష్టంగా సూచించారు. అలాగే ఉదయం 6 గంటల నుండి 11 గంటలలోపు పనిని ముగించుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పంచాయతీ కార్యాలయానికి తెలియజేయాలని ఆమె అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి పనులు చేపట్టడం ద్వారా గ్రామ అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, చెరువుల శుభ్రపరిచే పనులు, రోడ్ల మరమ్మత్తులు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారి అందరయ్య,గ్రామ సెక్రటరీ మహేశ్వరీ, గ్రామ పెద్దలు, స్థానికులు మరియు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కూలీల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# పట్వారిగూడెం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం




**పట్వారిగూడెం,ప్రజావాణి న్యూస్ మే 06:** బుధవారం పట్వారిగూడెం లో రైతు ముంగిట్లో శాత్రవేత్తలు శిక్షణా కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఇంచార్జి శాస్త్రవేత్తలైన డా బి. జాంబమ్మ మరియు డా ఆర్. శ్రీనివాసరావు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, భూసారాన్ని పెంచుకోవాలని, అవసరం మేరకు రసాయనాలను వాడాలని, సేంద్రియ వ్యవసాయం చేసుకోవాలని, నీటి వినియోగాన్ని పెంచుతూ, నీటి ఆదా చేపట్టాలని సూచించారు.అదే విధంగా పంట మార్పిడి పద్ధతులను చేపట్టి సుస్థిర ఆదాయాన్ని పొందాలని మరియు మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే సాగుచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా జంబమ్మ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయం లో రైతులు యాంత్రీకరణ వైపు మళ్ళాలని, ఆయిల్ పామ్ సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, మంచి దిగుబడులను సాధించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్వారిగూడెం సర్పంచ్ కూరం అర్జున్ రావు, ఉప సర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి డి. కేశవరావు పాల్గొని రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని, లాభసాటి వ్యవసాయము చేయాలని కోరారు.కార్యక్రమం అనంతరం సీఎచ్ ప్రసాదరావు 12 ఎకరాల ఆయిల్ పామ్ తోటలో క్షేత్ర సందర్శన చేసి పోషక మరియు తెగుళ్ళ గురించి పలు సూచనలు శాస్త్రవేత్తలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, జగ్గారం సర్పంచ్ వంకా జానకిరాం రైతులు సూరిబాబు,రామకృష్ణ,కృష్ణారావు, వెంకటరావు,వసంతరావు, వెంకటేశ్వరరావు,నరేష్ రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంద తిరుమలరెడ్డి

- మండల అధ్యక్షుడిగా కడారి జీవన్ కుమార్





**(మన ప్రజావాణి) మందమర్రి:- మే 6 :**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా మంద తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్ లు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం టి పి సి సి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి సూచన మేరకు తిరుమల్ రెడ్డి, జీవన్ కుమార్ లను పట్టణ, మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, సన్నిహితులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మంద తిరుమల్ రెడ్డి, కడారి జీవన్ కుమార్ లు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తతో కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి, రానున్న ఎన్నికల్లో మరల కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

# మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ను కలిసిన రైతు సంఘం నాయకులు



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 6 బుధవారం:**
నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రజా దర్బార్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని కలిసి మొక్కజొన్న ధాన్యం ఎగుమతుల్లో కలుగుతున్న ఇబ్బందులను గురించి వివరించగా మీరు మూడవ తేదీన బోదులబండ గ్రామంలో ఇచ్చిన వినతిపత్రం మేరకు ఇప్పటికే చర్యలు తీసుకున్నామని త్వరలోనే సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని రైతు సంఘం నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు.

# ఆదివాసీ రేలా ఉత్సవాలను జయప్రదం చేయండి

**(చింతూరు)**

చింతూరు ఐ టి డి ఎ లో ఆవిష్కరణ చేస్తున్న ఐ టి డి ఎ - పి వో శుభం నొక్వాల్ ఆదివాసీ గిరిజన సంఘం టీమ్ జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు సీసం.సురేష్, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టారామారావు,కూనవరం ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు బాబుబొర్రయ్య,తెల్లం.తమ్మయ్య, సోడి.శంకర్, వి ఆర్ పురం ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు పూనెం.ప్రదీప్ కుమార్, కారం.సుందరయ్య, చింతూరు ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కారం.నాగేష్,ధర్ముల.వీరభద్రం,ఎటపాక ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కాక.అర్జున్ దొర, ఇర్ప.అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునికి సత్కారం.

**హుజురాబాద్** తెలంగాణ రాష్ట్ర రిటైర్ ఉద్యోగుల సంఘం హుజురాబాద్ యూనిట్ తాత్కాలిక అధ్యక్షులు వైద్య లక్ష్మయ్య 76వ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ రిటైర్ ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. ఉస్మాన్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడుతూ లక్ష్మయ్య చేస్తున్న సేవలను కొని ఆడుతూ వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో,హుజురాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి గంజి జవర్ధన్, జిల్లా సంఘం సహాయ కార్యదర్శి సాగరం వీరస్వామి, యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల మృతి అత్యంత విషాదకరం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి: మే 7.** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు, గంపలపల్లి, గ్రామాల్లో మంగళవారం వచ్చిన అకాల వర్షాల సందర్భంగా, వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి పోయి గోడ కూలి మరణించిన గండారపు వెంకటేశ్, తనుగుల అభిరామ్, నిక్కిలచ్చన్న, తనుగుల నాగరాజు, మృతి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే స్పందించి మాట్లాడుతూ, రైతుల మృతి అత్యంత విషాదకరమని, ప్రమాదంలో మరణించిన నలుగురు రైతులకు, తన వ్యక్తిగత సహాయం తలో రెండు లక్షలు, ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, ఆ రైతు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రతిపాదనలను విరమించుకోవాలి

**(మన ప్రజావాణి) మందమర్రి:- మే 6 :**కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం యుద్దాల సాకుతో చమురు నిలువలు బ్లాక్ చేస్తూ దళారులకు కొమ్ముకాస్తున్నారని, అదేవిధంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రతిపాదనలను విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమనాథుని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. ఇటీవల పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలకు నిరసనగా సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట గల కోల్ బెల్ట్ రహదారిపై సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, సుదర్శన్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్యాస్, డీజిల్, పెట్రోల్ అధిక ధరలు, కొరత వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పంట కోతల సమయంలో డీజిల్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొరత లేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ల ధరలను 993 రూపాయలకు పెంచడంతో వాణిజ్య సిలిండర్ ధర 3100 రూపాయలకు చేరుకుందని, అదేవిధంగా డీజిల్, పెట్రోల్ ధరలు లీటర్ కు 5 రూపాయలు, గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఇవన్నీ పెరగడం వలన వ్యాపార, వాణిజ్య, హోటల్లపై మధ్య తరగతి, పేద ప్రజలపై భారం పడే అవకాశం ఉన్నందువలన నిత్యవసర సరుకుల ధరలు సైతం పెరిగే అవకాశం ఉన్నందన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు బండారి రాజేశం, రాళ్లపల్లి వీరయ్య, ఎండి రసూలు, నరేష్, మహిళా సంఘం నాయకురాలు బియ్యాల పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో జరిగిన సన్మాన కార్యక్రమం: ప్రముఖ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ గారిని ఈ వేడుకలో ఘనంగా సత్కరించారు.

: "నవ్వుల రారాజు" బాబు మోహన్‌కు సత్కారం. గుర్తింపు: వెండితెరపై, బుల్లితెరపై నాలుగు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న బాబు మోహన్ గారిని వక్తలు "నవ్వుల రారాజు" అని కొనియాడారు. నిర్వాహకులు: సాంస్కృతిక శాఖ సహకారంతో ముగిలి ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్య అతిథి: నాయుడు సత్యనారాయణ (తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్). గౌరవ అతిథులు: ఇమ్మడి రమేష్ (ఇమ్మడి సిల్వర్ గ్రూప్ చైర్మన్), వంశీ రామరాజు (వంశీ సంస్థల అధినేత), కవి యాకూబ్, రమేష్ బాబు (ఇండియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్), మరియు వెలుగు నాగార్జున (ఐ అండ్ పీఆర్ డిప్యూటీ డైరెక్టర్). నిర్వహణ: మల్లం రమేష్ (దర్శక నిర్మాత), వెంకటేశ్వర్లు (కన్వీనర్), మరియు నాగసాయి (కో-కన్వీనర్) ఈ వేడుకను పర్యవేక్షించారు. సామాజిక సేవకు గుర్తింపు: మాచర్ల శివశంకర్‌కు పురస్కారం. ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా యూసుఫ్‌గూడకు చెందిన మాచర్ల శివశంకర్ గారికి ప్రత్యేక పురస్కారాన్ని అందించారు. నేపథ్యం: డ్రంక్ అండ్



డ్రైవ్ నిర్మూలనకు ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును అందజేశారు. ప్రదాతలు: బాబు మోహన్ మరియు నాయుడు సత్యనారాయణ గారు కలిసి ఆయనను సత్కరించారు. అలాగే, ఈ కార్యక్రమంలో మిమిక్రీ కళాకారుడు శివ ను కూడా గౌరవించడం జరిగింది. తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ శ్రీ నాయుడు సత్యనారాయణ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వయంగా కొన్ని విశిష్టమైన ఛాయాచిత్రాలను ఎంపిక చేశారు. ప్రకృతి జీవన విధానాలను మరియు పర్యావరణ పరిరక్షణను ఎంతో శక్తివంతంగా ప్రతిబింబిస్తున్నందుకు గాను, ఆ సేకరణలో డా. సోమ రాజశేఖర్ (ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ వినియోగదారుల హక్కుల సంఘం - మేడ్చల్ జిల్లా ఛైర్మన్) ప్రదానం చేసిన "ది సాంగ్ ఆఫ్ ఇండియా" యొక్క చిత్రానికి ఆయన ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. ఈ చిత్రం యొక్క విశిష్టతను గుర్తించిన ఆయన, ఈ చిత్రంను అధికారికంగా తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి పంపించడం జరిగింది.

# అల్లూరి జీవితం మనకు ఆదర్శప్రాయం కావాలి

**హైదరాబాద్ :**
అమరవీరులు అనగానే మనకు భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ వంటి మహనీయులు గుర్తుకు వస్తారు. తెలుగునాట అల్లూరి సీతారామరాజు అటువంటి త్యాగం చేశారని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు అల్లూరి వర్ధంతి సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ సీతారామరాజు జాతీయోద్యమానికి చేసిన సేవను ప్రశంసించే భాగ్యం నాకు కలిగినందుకు నేను సంతోషిస్తున్నాను. .... భారతీయ యువకులు ఇలాంటి వీరులను ఆరాధించడం మరువకుందురు గాక" అని సుభాష్ చంద్రబోస్ ఆయన త్యాగ నిరతిని కొనియాడారని భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా ఎదిగిన అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నారని అన్నారు బ్రిటిష్ వారు దేశంలోని అన్ని వర్గాలప్రజలనివేధించారు.ముఖ్యంగా గిరిజనుల హక్కులని కాల రాశారు. అల్లూరి గిరిజనుల హక్కుల కోసంబ్రిటిష్వారినిఎదిరించారు.అల్లూరి దాటికి తట్టుకోలేక బ్రిటిష్ వారు 1924 ఏప్రిల్ 17 న మన్యానికి కలెక్టరు (స్పెషల్ కమిషనర్)గా రూథర్ ఫర్డ్ ను నియమించారు . ఆయన విప్లవాలను అణచడంలో నిపుణుడని పేరు పొందారు.విప్లవకారులలో అగ్గిరాజు (అసలు పేరు వేగిరాజు సత్యనారాయణ రాజు) శత్రువుల గుడారాలకు నిప్పుపెట్టి హడలుకొట్టే సాహసిగనుక "అగ్గిరాజు" అనే పేరు వచ్చింది. అతిసాహసిగా పేరుపొందాడు.ప్రభుత్వాధికారులను, పోలీసులను ముప్పుతిప్పలు పెట్టేవాడు. ఆహార ధాన్యాలు కొల్లగొట్టేవాడు. విప్లవ ద్రోహులను దారుణంగా శిక్షించేవాడు. అని అతనికి ప్రాణభయం లేదు. 1924 మే 6వ తారీఖున జరిగిన కాల్పులలో అగ్గిరాజు కాలికి గాయమైంది.తర్వాత ఆయనను అండమాన్ దీవులకు పంపించారని తరువాత,1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూర్చొని, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట..ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు.అని అన్నారు
1922 ఆగష్టు 22 న ఆరంభమైన ఈ మన్యం వీరుని విప్లవ పోరాటం 1924 జూలై మొదటివారంలో ముగిసిందని చెప్పవచ్చు అని .మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవనది పక్కన దహన క్రియలుజరిపారు.సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15, 1947న భారత ప్రజలకు లభించిందని అన్నారు

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**- ఈద్గా కమిటీ అధ్యక్షులు ముజాహిద్ హుస్సేన్**

**కరీంనగర్ :**
కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ బుధవారం మాట్లాడుతూ గోవును జాతీయ జంతువుగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ హోం శాఖ మంత్రి అమిత్ షా ఇతర కేంద్ర శాఖ మంత్రులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేస్తూ ప్రతిసారి రైతులు తమ పొలాలలో వ్యవసాయం భూమిలో చేయించుకొని నడవలేని పరిస్థితిలలో ఉన్న ఆవులను రైతులు తీసుకొని వచ్చి అంగడి బజార్లో అమ్మడానికి తీసుకొని వస్తారు అలాంటప్పుడు ఎవరైనా రైతులు ఆవులను అమ్మడానికి వచ్చినట్టయితే వారిని తిరిగి ఆవును తీసుకొని వెళ్ళిపొండి అని అంగడి బజార్ అధికారులు చెప్పినట్లయితే ఎవరు కూడా ఆవులను కొనుగోలు చేయరు నడవలేని పరిస్థితిలో ఉన్న ఆవులను తీసుకొని వచ్చి అంగడి బజార్లో అమ్మడానికి రైతులు ఎన్నో ప్రయత్నాలు చేస్తారు



.అలాంటప్పుడు ఎవరో వ్యక్తులు ఆవులను కొనుగోలు చేసి పట్టుకొని వచ్చేటప్పుడు కొంతమంది అడ్డుపడి ఎలా తీసుకుని వెళుతున్నారని ఘర్షణ పడతారు కనుక ఎవరు కూడా అవును కొనుగోలు చేయకుంటే ఎక్కడ కూడా ఘర్షణ కాదు కనుక అందుకే కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతిసారి బక్రీద్ పండుగ సందర్భంగా రైతు ఆవును అమ్మినప్పుడు ఎవరో కొనుగోలు చేసి తీసుకొని వచ్చేటప్పుడు ఆవుని ఎలా కొన్నారని కొంతమంది యువకులు ప్రశ్నిస్తుంటారు. కనుక అలాంటి సంఘటనలు జరగవద్దు అని అనుకుంటే తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం వెంటనే క్యాబినెట్ సమావేశంలోతీర్మానం చేసి వెంటనే గోవును జాతీయ జంతువుగా ప్రకటించినట్లయితే ఆవును ఎవరు కూడా కొనుగోలు చేయరు. మన దేశం కూడా ప్రశాంతంగా ఉంటుందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. భారతదేశంలో హిందువులు ముస్లింలు క్రైస్తవులు సిక్కులు ప్రతి ఒక్కరు అన్న తమ్ముల్లాగా కలిసిమెలిసి ఉంటారనీ అందుకే భారతదేశంలో ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జీవిస్తున్నారని మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# 'పెంచిన గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి'

**బూర్గంపహాడ్, మే 06 :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెట్రో ధరలపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని అందులో భాగంగా ఈ నిరసన చేపట్టడం జరిగిందన్నారు. సామాన్యులపై మోయలేని భారాన్ని మోపుతుందని, ధరల పెంపుపై ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వాలు ప్రజల హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, తక్షణమే పెంచిన



గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి సామాన్యులకు ఊరటనివ్వాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసీల్దార్ సమ్మయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నల్లజాల సత్యనారాయణ, అలవాల సీతారాంరెడ్డి, సొల్లు పుల్లయ్య, సిద్ధారపు సుబ్బారెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, ముదిగొండ బాలకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాటూరి రాము, కుంజా నాగరాజు, భూక్యా నాగేశ్వరరావు, బద్రి, సింగబోయిన వెంకటేశ్వర్లు, పెనుబల్లి మండల కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

# ఫైనల్ మ్యాచ్ వేదిక మార్పు..

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ వేదిక అధికారికంగా ఖరారైంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుహోమ్ గ్రౌండ్ అయిన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టైటిల్ పోరును బీసీసీఐ అనూహ్యంగా అహ్మదాబాద్‌కు మార్చింది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానంగా పేరొందిన నరేంద్ర మోదీ స్టేడియం మే 31న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. వాస్తవానికి ప్రతి ఏడాదీ గతేడాది విజేతగా నిలిచిన జట్టు సొంత మైదానంలో ఫైనల్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈ ఏడాది ఆ సంప్రదాయాన్ని పక్కనపెట్టారు. స్థానిక క్రికెట్ అసోసియేషన్, అధికారుల నుంచి వచ్చిన కొన్ని డిమాండ్లు తమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఆ కారణం వల్లే ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చామని బీసీసీఐ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా వెల్లడించారు. ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్‌ను బోర్డు బుధవారం విడుదల చేసింది. గత ఐదేళ్లలో అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగడం ఇది నాలుగోసారి కావడం విశేషం. మే 26 నుంచి ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. వేదిక మార్పుపై బీసీసీఐ చేసిన ప్రకటనలో నిబంధనలకు విరుద్ధమైన డిమాండ్ల గురించి ప్రస్తావించారే తప్ప, అసలు కారణం ఏమిటో నేరుగా చెప్పలేదు. అయితే పలు నివేదికల ప్రకారం చూస్తే, స్థానిక రాజకీయ నాయకుల నుంచి వచ్చిన అసాధారణ డిమాండ్ల వల్లే ఈ మార్పు జరిగినట్లు స్పష్టమవుతోంది. ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌కు ముందే కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయనంద్ కాశప్పనవర్



బహిరంగంగానే వీఐపీ పాస్‌ల డిమాండ్ తెరపైకి తెచ్చారు. ప్రజాప్రతినిధులమైన తాము క్యూలో నిలబడలేమని, ప్రతి ఎమ్మెల్యేకు కనీసం ఐదు ఐపీఎల్ టికెట్లు ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. ఆ తర్వాత వెంటనే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఎంపీలు, ఎమ్మెల్యేలకు మ్యాచ్‌కు మూడు ఉచిత టికెట్ల చొప్పున కేటాయిస్తామని వెల్లడించారు. బీసీసీఐ ఈ వ్యవహారంపై నేరుగా స్పందించనప్పటికీ, వేదికను మార్చడం వెనుక ఉన్న అసలు కారణం ఇదేనని క్రీడా వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. నల్ మ్యాచ్ కోసం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఎంచుకోవడానికి బలమైన కారణాలే ఉన్నాయి. అత్యధిక సీటింగ్ సామర్థ్యం ఉన్న ఈ మైదానం ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక మ్యాచ్‌లకు విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చింది. ఇక్కడ అత్యుత్తమ మౌలిక సదుపాయాలు ఉండటంతో పాటు, బయటి వ్యక్తుల నుంచి అనవసరమైన ఒత్తిళ్లు తక్కువగా ఉంటాయి. భారీ అంచనాలు ఉండే ఫైనల్ లాంటి మ్యాచ్‌ను సురక్షితమైన, నియంత్రిత వాతావరణంలో నిర్వహించడానికి బీసీసీఐకి ఇది సరైన వేదికగా మారింది. ఒక రకంగా చెప్పాలంటే, ఈ వేదిక మార్పు కేవలం సౌలభ్యం కోసమే కాకుండా, నిర్వహణపై తమకు పూర్తి పట్టు ఉండేలా బోర్డు తీసుకున్న జాగ్రత్తగా పరిగణించవచ్చు. ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ పూర్తి షెడ్యూల్ ఈ విధంగా ఉంది. లీగ్ దశలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య మే 26న ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో క్వాలిఫయర్-1 మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత మే 27న న్యూ చండీగఢ్‌లోని న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడో, నాలుగో స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో తలపడతాయి. అదే మైదానంలో మే 29న క్వాలిఫయర్-2 జరగనుంది. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టు, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు ఈ మ్యాచ్‌లో ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. ఇక విజేతను నిర్ణయించే గ్రాండ్ ఫైనల్ మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో అట్టహాసంగా జరగనుంది. ఈ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లను మూడు వేర్వేరు నగరాల్లో నిర్వహించడం ఈ సీజన్‌లో తీసుకున్న ప్రత్యేక నిర్ణయమని, బెంగళూరు వ్యవహారం వల్లే ఈ రకమైన మార్పులు చేయాల్సి వచ్చిందని బోర్డు వివరించింది.

# చరిత్ర సృష్టించిన సంజూ సామ్సన్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 రసవత్తరంగా మారిపోయింది. లీగ్ దశ ఆఖరికి చేరుకున్నా.. 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఉన్నాయి. లక్నో, ముంబై జట్లకు కాస్త కష్టమైనా అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. ఇక ఆరంభంలో ఇబ్బంది పడ్డ చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం దూకుడు మీద ఉంది. ప్లేయింగ్ ఎలెవెన్ సెట్ అవ్వడంతో పాటు నిలకడగా ఆడుతూ ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. మంగళవారం జరిగిన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌పై నెగ్గిన చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో 6వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం 10 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. 5 ఓటములతో 10 పాయింట్లు సాధించిన చెన్నై సూపర్ కింగ్స్ 6వ స్థానంలో నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో సంజూ సామ్సన్ రెచ్చిపోయాడు. తద్వారా ఎవరికీ సాధ్యం కాని రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో సంజూ సామ్సన్ 52 బంతుల్లో 87 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 7 ఫోర్లు.. 6 సిక్సర్లు ఉన్నాయి. ఇప్పటికే రెండు సెంచరీలు బాదాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరపున తొలి సీజన్ ఆడుతున్న సంజూ సామ్సన్ ఆరంభంలో ఇబ్బంది పడ్డా.. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సంజూ సామ్సన్ నిలబడి ఆడిన ప్రతిసారి కూడా చెన్నై గెలవడం విశేషం. ఇక ఢిల్లీతో జరిగిన పోరులో కార్తీక్ శర్మ (31 బంతుల్లో 41 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కలిసి అజేయమైన 3వ వికెట్‌కు 66 బంతుల్లో 114 పరుగులు జోడించాడు. ఈ క్రమంలో ఎవరికీ సాధ్యం కాని రికార్డును సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ఒకే జట్టుపై రెండుసార్లు 100 లేదా అంతకంటే ఎక్కువ భాగస్వామ్యాలు నెలకొల్పిన తొలి బ్యాటర్‌గా సంజూ సామ్సన్ చరిత్ర నెలకొల్పాడు. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన తొలి అంచె పోరులో ఆయుశ్ మాత్రేతో కలిసి సంజూ సామ్సన్ 113 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రుతురాజ్ గైక్వాడ్ కూడా ఢిల్లీపై రెండుసార్లు 100 లేదా అంతకంటే ఎక్కువ భాగస్వామ్యాలు నెలకొల్పాడు. అయితే అతడు రెండు సీజన్లలో ఈ ఘనత సాధించాడు.

# ఎప్పుడు ఎవరికి బౌలింగ్ ఇవ్వాలో నాకు బాగా తెలుసు: రోహిత్ శర్మ



మైదానంలోకి దిగితే పరుగులు వరద పారించే స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు మతిమరుపు ఉంటుందని, విలువైన వస్తువులను సైతం మర్చిపోతుంటాడని తన టీమ్‌మేట్స్ ఇప్పటికే అనేక సందర్భాల్లో చెప్పారు. తాజాగా అతడి మతిపరుపు విషయం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే తాను వస్తువులనే మర్చిపోతానని, గేమ్ స్ట్రాటజీని కాదని, ముఖ్యమైన విషయాలు కచ్చితంగా గుర్తుంటాయని అన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.రోహిత్ శర్మ ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలో అతడు ముంబయి ఇండియన్స్ జట్టు సభ్యులు సూర్యకుమార్, తిలక్ వర్మ, రికెల్టన్, జస్ప్రీత్ బుమ్రా, విల్ జాక్స్‌కో కలిసి తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లో రోహిత్ మతిమరుపుతో తాజాగా తనకు ఎదురైన సందర్భం గురించి యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ షేర్ చేసుకున్నాడు. ఈసారి రోహిత్ ఫోన్ మర్చిపోయాడని చెప్పాడు. 'ఇటీవల మేం జామ్‌నగర్‌లోని వంతారకు వెళ్లాం. ఈ క్రమంలో రోహిత్ భయ్యా ఫ్యామిలీతోపాటు మాకంటే ముందే దిల్లీకి చేరుకున్నాడు. దీంతో నేను భయ్యాకు ఫోన్ చేస్తున్నా. కానీ లిఫ్ట్ చేయడం లేదు. అయితే నేను వంతారకు చేరుకున్నాక, 'ఫోన్ ఎందుకు లిఫ్ట్ చేయట్లేదు' అని తనను అడిగితే 'ఫోన్ ఇంట్లో మర్చిపోయి వచ్చాను' అని చెప్పాడని అన్నాడు. దీంతో ఈవెంట్‌లో ఒక్కసారిగా అంతా నవ్వేశారు.దీనిపై రోహిత్ స్పందించాడు. 'హా! నేను అప్పుడప్పుడు వస్తువులు మర్చిపోతుంటానని అంగీకరిస్తాను. ఇక్కడ కూర్చొని నవ్వుతున్నవాళ్లు కూడా ఎప్పుడో ఒక సందర్భంలో ఏదో ఒకటి మర్చిపోయే ఉంటారు. అది కామన్. కానీ, ఏ సందర్భంలో ఏది ముఖ్యమైన విషయమో అది నేను కచ్చితంగా గుర్తుపెట్టుకుంటాను. ఎప్పుడు ఎవరికి బౌలింగ్ ఇవ్వాలి ఎవరిని ఎప్పుడు బ్యాటింగ్‌కు పంపాలి అనే విషయాలు పక్కా గుర్తుంటాయి' అని రోహిత్ అన్నాడు. ముంబయి రీసెంట్‌హో వాంఖడే వేదికగా మ్యాచ్ ఆడింది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు మైదానంలో రోహిత్ ప్రాక్టీస్ చేస్తుండగా, అతడు బాదిన ఓ బంతి అక్కడే పని చేస్తున్న గ్రౌండ్ స్టాఫ్‌కు తగిలింది. మోకాలికి బంతి బలంగా తాకడంతో గ్రౌండ్ స్టాఫ్ మెంబర్ అక్కడే కిందపడ్డాడు. దీంతో రోహిత్ ప్రాక్టీస్ మధ్యలోనే ఆపేసి అతడి వద్దకు వెళ్లి పరిస్థితిని కనుక్కున్నాడు.

# పాండ్యాను దూరం పెట్టిన ముంబై ఇండియన్స్!



ఐపీఎల్ 2026 సీజన్ ముంబై ఇండియన్స్‌కు జట్టుకు పీడకలగా మారింది. వారికి అసలు కలిసి రాలేదు. ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పడిపోయి అత్యంత దారుణమైన ప్రదర్శన ఇస్తోంది. ఈ కష్టకాలంలో జట్టును ముందుండి నడిపించాల్సిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా చుట్టూ ఇప్పుడు వివాదాలు, సందేహాలు ముసురుకున్నాయి. తాజా సమాచారం ప్రకారం రాయ్‌పూర్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరుగనున్న కీలక పోరు కోసం ముంబై ఇండియన్స్ జట్టు విమానాశ్రయం నుంచి బయల్దేరగా అందులో హార్దిక్ పాండ్యా కనిపించలేదు. దీంతో ఆయనను ముంబై ఇండియన్స్ పక్కన పెట్టారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మే4న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక పాండ్యా ఆడలేదు. ఆ సమయంలో అతనికి వెన్నునొప్పి ఉన్నట్టు జట్టు యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. హార్దిక్ స్థానంలో సూర్య కుమార్ యాదవ్ ఆ మ్యాచ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు. అయితే బుధవారం ముంబై విమానాశ్రయం టెర్మినల్ 1 వద్ద జట్టు సభ్యులందరూ కనిపించినప్పటికీ , హార్దిక పాండ్యా మాత్రం వారిలో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అతను నేరుగా రాయ్‌పూర్‌లో జట్టుతో కలుస్తాడా లేదా అనే విషయంలో ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత లేదు. క్రికెట్ వర్గాల్లో హార్దిక్ గైర్హాజరీపై కేవలం గాయం మాత్రమే కారణం కాకపోవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో హార్దిక్ పాండ్యా బ్యాట్‌తో, బంతితో దారుణంగా విఫలమయ్యాడు. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 146 పరుగులు మాత్రమే చేశాడు. అది కూడా స్ట్రైక్ రేట్ 136.45 ఉంది. బౌలింగ్‌లోనూ ప్రభావం చూపలేకపోయాడు. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాను పీఠంపై కూర్చోబెట్టం ముంబై ఇండియన్స్‌కు ఇబ్బందిగా మారింది. జట్టు సమన్వయం దెబ్బతింది. హార్దిక్ గాయం గురించి ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ.... అతనికి వెన్నునొప్పి ఉందని నాకు మధ్యాహ్నం తెలిసింది. అది ఎంత తీవ్రంగా ఉందో, అతను ఎప్పుడు తిరిగి వస్తాడో నాకు తెలియదు అని కామెంట్ చేశాడు. మే 6 మధ్యాహ్నం జట్టు సభ్యులు విమానాశ్రయానికి చేరుకున్న సమయంలో ఈ విషయం వెలుగు చూసింది.

# అభిషేక్- వైభవ్.. ఐపీఎల్ స్వరూపాన్నే మార్చేస్తారు

● టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్





ఇండియన్ ప్రీమియర్ లీగ్ జట్లలో గత కొన్ని సీజన్‌ల నుంచి బ్యాటింగ్ విధానం పూర్తిగా మారింది. 30-గజాల సర్కిల్ వెలుపల ఇద్దరు ఫీల్డర్ల నిబంధనను సద్వినియోగం చేసుకుంటూ, పవర్‌ప్లేలో పరుగులు రాబట్టడంలో జట్లు అసాధారణ దూకుడును ప్రదర్శిస్తున్నాయి. ఇది కొన్ని అద్భుతమైన స్కోర్‌లకు దారితీసింది.కొన్నిసార్లు ఓవర్‌కు 18 పరుగులు కూడా నమోదయ్యాయి. పవర్ ప్లే.. పేరుకు తగ్గట్టుగా ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్నారు.ఈ పరిణామాలపై టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. పవర్ ప్లేలో భారీగా పరుగులు చేస్తేనే మ్యాచ్ గెలిచినట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. అదే కంటిన్యూ అయితే ఐపీఎల్ టైటిల్ కూడా దక్కించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. స్పోర్ట్స్‌స్టార్ 'ఇన్‌సైట్ ఎడ్జ్' పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడారు. మొదటి ఆరు ఓవర్లలో వీలైనన్ని పరుగులు చేస్తేనే మ్యాచ్ గెలిచినట్టవుతోందని, ఈ విషయంలో ఎటువంటి గేమ్ ప్లాన్ కూడా పెద్దగా వర్కవుట్ కావట్లేదని పేర్కొన్నారు. పవర్ ప్లేలో బౌలర్లపై ఆధిపత్యం చెలాయిస్తే సులువగా మ్యాచ్ గెలిచినట్టేనని మంజ్రేకర్ తేల్చి చెప్పారు. అలా ఆడిన జట్టు చివరికి టైటిల్ గెలిచినా కూడా ఆశ్చర్యపోనక్లేదని, అంతా పవర్ ప్లే పైనే ఆధారపడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# మెడల్ సాధించినా బ్యాడ్మింటన్‌కు గుర్తింపు లేదు

## భారత స్టార్ షట్లర్ సాత్విక్ నిరాశ!

2026 థామస్ కప్ టోర్నమెంట్‌లో కాంస్య పతకం సాధించినప్పటికీ తమకు తగిన గుర్తింపు దక్కలేదని భారత స్టార్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రతిష్ఠాత్మక టోర్నీలో పతకం సాధించి స్వదేశానికి వస్తే, ఎయిర్‌పోర్టులో కనీసం స్వాగతం కూడా లభించలేదని అన్నాడు. అభిమానులు ఎవరు కూడా స్వాగతం పలికేందుకు ఎయిర్‌పోర్టుకు రాకపోవడం తనను ఎంతో బాధించిందని సాత్విక్ అన్నాడు. అందుకే భవిష్యత్తులో తన పిల్లలను బ్యాడ్మింటన్ ఆడించనని తెలిపాడు.బ్యాడ్మింటన్‌కు గుర్తింపు లభించడం లేదని సాత్విక్ అభిప్రాయపడ్డాడు. దేశ ప్రజలు కూడా ప్రస్తుతం క్రికెట్ (ఐపీఎల్), రాజకీయాలపైనే ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారని అన్నాడు. ఈ పరిణామాలు చూస్తుంటే, భారత్‌లో బ్యాడ్మింటన్ ఆటను ప్రొఫెషనల్ గేమ్‌గా చూడడం లేదా అనే సందేహం కలుగుతుందని అన్నాడు. ఈ మేరకు తాజాగా డెన్మార్క్ నుంచి భారత్‌కు వచ్చిన సాత్విక్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'ఏడు గంటలు జర్నీ చేసి జర్మనీ నుంచి హైదరాబాద్ చేరుకున్నాం. మేం థామస్ కప్ జెర్సీలను ధరించి ఉన్నాం. అయినప్పటికీ జర్మనీ ఎయిర్‌పోర్ట్‌లో ఒక్కరు కూడా మీరెవరు ఆ పతకాలు ఏంటి అని కూడా మమ్మల్ని అడగలేదు. అక్కడ ఇండియన్స్, అందులో కొందరు మన తెలుగు వాళ్లు కూడా ఉన్నారు. అయితే ప్రస్తుతం అందరూ ఐపీఎల్, పాలిటిక్స్‌పైనే దృష్టి పెడుతున్నారు. వాటితోనే బిజీగా ఉన్నారు. మేం 2022లో గోల్డ్ మెడల్ తీసుకొచ్చాం. అప్పుడు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొన్నాం. కానీ ఇలాంటి గొప్ప విజయాలు సాధించినప్పుడు ఘనంగా సంబరాలు చేసుకోవాలని ఉంటుంది"ఇంకో విషయం ఏంటంటే, ఇక్కడ ఎయిర్‌పోర్టులో కూడా మమ్మల్సిన ఎవరూ గుర్తించలేదు. జట్టులోని ఆటగాళ్లు శ్రీరాంత్, ప్రణయ్, ధ్రువ్ ఇలా అందరూ ఎయిర్‌పోర్ట్‌కు రాగానే ఎవరి క్యాబ్ వాళ్లే బుక్ చేసుకుని వెళ్లిపోయారు. నాకోసం నా ఫ్రెండ్స్ వచ్చారు. స్టార్ అథ్లెట్లు కూడా క్యాబ్స్ బుక్ చేసుకుంటూ కనిపించారు. ప్రస్తుతం ఇలా ఉంది పరిస్థితి. కానీ సంబరాలు చేసుకునే అవకాశాలు తరచూ రావు. అది అభిమానులకు తెలియడం లేదు' అని సాత్విక్ అన్నాడు.' బ్యాడ్మింటన్ టోర్నీల్లో కాంపిటీషన్ తీవ్రంగా ఉంటుంది. ఇలాంటి




టోర్నీల్లో గాయపడితే, రిప్లేస్‌మెంట్‌గా ఆడేందుకు ఇంకో ప్లేయర్ ఉండడు. ముఖ్యంగా టీమ్ ఈవెంట్స్‌లో చాలా ఒత్తిడి ఉంటుంది. సపోర్ట్ కూడా ఉండదు. అయినప్పటికీ పతకాలు గెలిచినా గుర్తింపు ఉండడం లేదు. అందుకే ఫ్యూచర్‌లో 'నా పిల్లలను బ్యాడ్మింటన్ ఆడించను' అని ఓ సందర్భంలో ప్రణయ్ చెప్పాను. మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటే ఫర్వాలేదు కానీ, ఎంత గొప్ప ప్రదర్శన చేసినా గుర్తింపు ఉండకపోతే చాలా బాధగా ఉంటుంది. ఎంత సాధించినా, హైదరాబాద్ అకాడమీలో కేక్ కట్ చేయడం వరకే సంబరాలు పరిమితమవుతున్నాయి' .



## నితిన్ కొత్త సినిమా మొదలైంది..


యంగ్ హీరో నితిన్ తన కొత్త సినిమాను నేడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందనుంది. హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్‌ను వైభవంగా మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరయ్యారు.

ఈ సినిమాతో సోము నర్రి అనే కొత్త దర్శకుడు టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. నితిన్ సరసన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించనున్నారు.

ప్రస్తుతం ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ నెల రెండో వారం నుంచి మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. వరుస విజయాలతో జోరుమీదున్న సితార సంస్థ, ఈ చిత్రంతో నితిన్‌కు ఒక మంచి కమర్షియల్ హిట్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. త్వరలోనే సినిమా టైటిల్, ఇతర నటీనటుల పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

## కొత్త జానర్‌లో నారా రోహిత్..

### ఒక పోస్టర్‌తోనే హైప్




రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. దీఎ: రాతీఝఋఝఅఉ ఝఖఎంప్త్రఎఉ రాతీబఅస్త్రుఝతీఝజూబ । 6 మీఝఎ 2026 3:12ూవీ రాష్ట్రుతీవ: టాలీవుడ్‌లో కొత్త కాన్సెప్ట్‌లకు ప్రేక్షకుల నుండి వస్తున్న ఆదరణ మధ్య, యంగ్ హీరో రోహిత్ నారా తన కెరీర్‌ను మరింత వైవిధ్యంగా మలుచుకునే దిశగా ముందడుగు వేస్తున్నారు. రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఎ=చీ23 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా రోహిత్ కొత్త జానర్‌లో తన సామర్థ్యాన్ని చూపించాలనే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా, డెబ్యూ డైరెక్టర్ చినిమిల్లి మణికుమార్‌తో ఆయన కాంబినేషన్ కుదరడం ఈ ప్రాజెక్ట్‌కు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తోంది. ఈ మూవీ అనౌన్స్‌మెంట్ పోస్టర్ రిలీజైన వెంటనే సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. షౌటింగ్ సూన్ సరికొత్త ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్, సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. సాధారణంగా టీజర్ లేదా ఫస్ట్ లుక్ ద్వారా హైప్ క్రియేట్ చేసే ట్రెండ్ మధ్య, కేవలం ఒక పోస్టర్ ద్వారానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం ఈ టీమ్ స్ట్రాటజీని ప్రత్యేకంగా నిలబెడుతోంది. పోస్టర్‌లో కనిపిస్తున్న కలర్ ఫుల్ డిజైన్ చూస్తుంటే ఇదొక ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ అనే సిగ్నల్స్ ను ఇస్తోంది. దీంతో, కథలో ఎమోషన్‌తో పాటు ఎంటర్టైన్‌మెంట్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఉంటుందని అంచనాలు పెరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను కరణ్ సి ప్రొడక్షన్స్ ఝూ బ్యానర్‌పై భరత్ చౌదరి నిర్మిస్తున్నారు. కొత్త డైరెక్టర్ తో సినిమా చేయడం ఒక రిస్క్ అయినప్పటికీ, కంటెంట్‌పై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్‌లో రీసెంట్ గా కొత్త దర్శకులు వినూత్న కథలతో మంచి విజయాలు సాధిస్తున్న నేపథ్యంలో, కూడా ఆ జాబితాలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రోహిత్ నారా కెరీర్ పరంగా చూస్తే, ఇదొక కీలక మలుపుగా మారవచ్చని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. త్వరలోనే శుభ ముహూర్తంతో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. షూటింగ్ మొదలయ్యాక ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలను వెల్లడించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం టైటిల్ కూడా ఫిక్స్ కాలేదు కాబట్టి, టీమ్ ప్లానింగ్ దశలోనే ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించడం గమనార్హం. మొత్తానికి, ఎ=చీ23 ఒక సాధారణ సినిమా ప్రకటనగా కాకుండా, కంటెంట్ ఆధారంగా హైప్ సృష్టించే కొత్త ట్రెండ్‌కు నాంది పలికే ప్రాజెక్ట్‌గా కనిపిస్తోంది. మరి ఈ సినిమాతో నారా రోహిత్ ఆడియన్స్ ను ఏ మేర ఆకట్టుకుంటారో చూడాలి.

## నేహా శెట్టి అందాల వర్షం..



'డీజే టిల్లు' సినిమాతో యూత్ గుండెల్లో 'రాధిక'గా ముద్ర వేసుకున్న నేహా శెట్టి, తన గ్లామర్‌తో నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. తాజాగా మాల్దీవుల సముద్ర తీరాన వైట్ డ్రెస్‌లో మెరిసిపోతూ కొన్ని క్రేజీ ఫోటోలను షేర్ చేసింది. "కాట్ ఏ వైబ్ బై ది సీ" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, ఆ ఫోటోల్లోని ఆమె స్టైలిష్ లుక్ ఇప్పుడు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. అవకాశాల కోసం ఎదురుచూస్తున్నా, సోషల్ మీడియాలో మాత్రం నేహా తన క్రేజ్‌ను అస్సలు తగ్గించుకోవడం లేదు. ఆ విశేషాలు చూద్దాం

వేసవి తాపాన్ని తగ్గించడానికి నేహా శెట్టి సముద్ర తీరాన్ని ఎంచుకుంది. ఈ ఫోటో షూట్‌లో ఆమె ధరించిన తెల్లటి డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్టిచ్డ్ అల్మారీ' అనే బ్రాండ్ రూపొందించిన ఈ కస్టమ్ మేడ్ అవుట్‌ఫిట్‌లో నేహా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇక కట్-అవుట్ డిజైన్, కింద వైపు సముద్ర అలల కదలికలను తలపించేలా ఉన్న ఫ్రింజ్డ్ హెమ్ లైన్ ఆమెకు పక్కా రిసార్ట్ వేర్ లుక్‌ను ఇచ్చాయి. ఈ డ్రెస్ నేహా బాడీ లాంగ్వేజ్‌కు సరిగ్గా నప్పింది. 'రాధిక'గా గుర్తింపు.. ఆపై ఒడిదుడుకులు: ఆకాష్ పూరి 'మెహబూబా' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నేహాకు, అసలైన గుర్తింపు ఇచ్చింది మాత్రం సిద్ధు జొన్నలగడ్డ సరసన నటించిన 'డీజే టిల్లు' చిత్రమే. ఇక అందులో రాధిక పాత్ర ఎంత పాపులర్ అయ్యిందో మనందరికీ తెలిసిందే. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా, అవి ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. దీంతో ఈ అమ్మడికి మెల్లగా అవకాశాలు తగ్గాయి. అయితేనేం, సోషల్ మీడియా ద్వారా నిరంతరం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటూ తన గ్లామర్ పవర్ చూపిస్తోంది.

నేహా శెట్టికి పవన్ కళ్యాణ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఓజీ'లో ఒక స్పెషల్ సాంగ్ చేసే అవకాశం వచ్చింది. అయితే అక్కడ ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడింది. ఇక సినిమా లెంగ్త్ ఎక్కువ కావడంతో ఎడిటింగ్‌లో నేహా చేసిన స్పెషల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ తొలగించాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆ పాటను యూట్యూబ్‌లో విడుదల చేసినప్పటికీ, సినిమాలో ఉంటే వచ్చే ఆ క్రేజ్ మాత్రం రాలేదు. ఇక అయినప్పటికీ నేహా నిరాశ చెందకుండా తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. సరైన బ్రేక్ కోసం ఎదురుచూపులు: ప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. తనలోని నటనను, గ్లామర్‌ను ప్రూవ్ చేసుకునే అవకాశం వస్తే మళ్ళీ ఫామ్‌లోకి రావాలని ఆశిస్తోంది. అందుకే ఎప్పటికప్పుడు సరికొత్త ఫోటో షూట్లతో మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక తాజాగా ఆమె పంచుకున్న ఈ బీచ్ ఫోటోలకు నెటిజన్లు "రాధికా.. అదిరిపోయావ్", "బ్యూటిఫుల్ వైబ్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. గ్లామర్ విషయంలో నేహా శెట్టికి పోటీ ఇచ్చేవారు తక్కువనే చెప్పాలి.

## జన నాయగన్ ఊపిరి పీల్చుకో

దళపతి విజయ్ తమిళనాడు సీఎం పీఠాన్ని దక్కించుకోవడంతో -జన నాయగన్- ఊపిరి పీల్చుకుంటుందా? అష్టదిగ్బంధనానికి గురైనా జన నాయగన్ దిగ్బంధనాన్ని తొలగించుకుని బయటకు రాబోతుందా? అంటే అవుననే అనాలి. గత కొంతకాలంగా -జన నాయగన్- విడుదల విషయంలో రకరకాల రాజకీయ, న్యాయ పరమైన, సాంకేతిక సమస్యలు ఎదురైన సంగతి తెలిసిందే. తాజాగా స్వయంగా కథానాయకుడే రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి మార్గం సుగమం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. -జన నాయగన్- సినిమా గత ఏడాదే రిలీజ్ అవ్వాలి. కానీ అందులోని కొన్ని రాజకీయ అంశాలు , డైలాగులు అప్పటి ప్రభుత్వాలకు కంటగింపుగా మారాయనే ప్రచారం జరిగింది. సెన్సార్ బోర్డు దగ్గర నుండి థియేటర్ల కేటాయింపు వరకు సినిమా అడుగడుగునా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది.

సినిమా పేరులోనే -ప్రజా నాయకుడు- అనే అర్థం ఉండటం అది విజయ్ రాజకీయ ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఉండటంతో అప్పట్లో ఈ చిత్రాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని అభిమానులు ఆరోపించారు. తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టడం సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. సినిమా విడుదలకు కావాల్సిన అనుమతులు, పంపిణీ వ్యవస్థలో ఉండే ఇబ్బందులు అత్యంత వేగంగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశంలో ఉంటాయి. గతంలో ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజాలు కూడా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వారి సినిమాలు సంచలనాలు సృష్టించాయి. తాజాగా విజయ్ విషయంలోనూ అదే పునరావృతమయ్యేలా కనిపిస్తోంది. దీంతో ఈ సినిమా విడుదల తేదీపై కోలీవుడ్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. విజయ్ రాజకీయ విజయానికి గుర్తుగా లేదా ఆయన పాలనలో తీసుకునే కీలక నిర్ణయాలకు అనుగుణంగా ఓ ప్రత్యేకమైన రోజున జన నాయగన్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ చిత్రం ద్వారా ఆయన చెప్పాలనుకున్న సామాజిక సందేశం ఇప్పుడు నేరుగా ప్రజల్లోకి వెళ్తుందని ఇది ఆయన రాజకీయ ప్రయాణానికి కూడా మరింత బలాన్ని ఇస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి కేవలం తమిళనాడులోనే కాకుండా విజయ్‌కున్న గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సినిమాకున్న అడ్డంకులు తొలగిపోవడమే కాకుండా ప్రభుత్వ మద్దతు కూడా పరోక్షంగా ఉండే అవకాశం ఉండటంతో థియేటర్ల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతాయి. -జన నాయగన్- విడుదలైతే ఇదొక సినిమా మాత్రమే అవ్వదు. ఒక నాయకుడి విజయోత్సవంగా మిగిలిపోతుందని ఫ్యాన్స్ సంబర పడుతున్నారు. కోర్టు వివాదంలో ఉన్న ఈ సినిమా అక్కడా వేగంగానే క్లియరెన్స్ తెచ్చుకునే అవకాశం ఉంది. ఇక -జన నాయగన్- చిత్రానికి కాలం కలిసొచ్చిందనే చెప్పాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరైన సమయం వచ్చినప్పుడు విజయం దానంతట అదే వస్తుందనే దానికి ఈ సినిమానే ఉదాహరణ. విజయ్ ముఖ్యమంత్రి కావడంతో ఈ సినిమాకు ఉన్న క్రేజ్ రెట్టింపు అయింది. త్వరలోనే వెండితెరపై -జన నాయగన్- సందడి మొదలు కానుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి రికార్డులను తిరగరాస్తుందో చూడాలి.



## 'మైసా' కీలక షెడ్యూల్ పూర్తి.. గిరిజన యువతిగా రష్మిక!




స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం 'మైసా'కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. 'మైసా' చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది. అలాగే విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' అనే పీరియడ్ డ్రామాలో

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com